జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 126 విశాఖపట్నం గురువారం 21 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00

# క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించండి

## సమగ్ర భూ సర్వేపై సీఎం జగన్ సమీక్ష



**అమరావతి, జనవరి 20 (ప్రజాపాలన) :** దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ 90 రోజుల్లోగా పట్టా ఇస్తామని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ విధానం సమర్థవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇళ్ల పట్టాల పంపిణీని జనవరి నెలాఖరు వరకూ పొడిగించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు– భూ రక్ష పథకంపై క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, సీఎస్ ఆదిత్యనాద్ దాస్, సీఎం ముఖ్య సలహాదారు నీలం సాహ్ని, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఎం గిరిజా శంకర్, సర్వే, సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్దార్థ జైన్ సహా ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### సర్వే సిబ్బందికి శిక్షణ

ఈ సందర్భంగా సమగ్ర సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి పలు దఫాలుగా శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 'ఇప్పటికే రెండు స్థాయిల్లో పరీక్షలు నిర్వహించాం. ఇందులో 92శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన వారికి అవగాహన కల్పించేలా, పరిజ్ఞానం పెంచేలా శిక్షణ ఇస్తున్నాం. ఫిబ్రవరిలో మూడో స్థాయి పరీక్షలు నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు. ఇందుకు స్పందనగా.. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులకు సంబంధిత అంశాలపై సమర్థతను పెంచడానికి అవగాహన, శిక్షణ, పరీక్షలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. క్రమం తప్పకుండా ఈ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అంశాల్లో పరిజ్ఞానం, సమర్థత పెంచడమే లక్ష్యం కావాలని దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా.. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేంతవరకూ వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు, సంబంధిత అంశాల్లో పరిజ్ఞానం పెంచేలా ప్రణాళిక ఉండాలని సూచించారు. తద్వారా పనితీరులో సమర్థత కనబరుస్తారని పేర్కొన్నారు. ఇక పేదలకు కొత్తగా నిర్మించనున్న కాలనీలను కూడా సర్వేలో భాగంగా తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. "మ్యాపుల తయారీలో వీటినీ పరిగణలోకి తీసుకోవాలి. కాలనీల్లో ప్రతి ఇంటికీ కూడా యూనిక్ ఐడీ నంబరు ఇవ్వాలి. సర్వేకు గ్రామ సచివాలయ సిబ్బంది వెళ్తున్న సందర్భంలో ప్రతిరోజూ కనీసం 2 గంటల పాటు ప్రజల ఫిర్యాదులు స్వీకరణ, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలి" అని సూచించారు.

### రిజిస్ట్రార్ కేంద్రాలుగా సచివాలయాలు

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించగా.. ఒక గ్రామంలో సమగ్ర భూ సర్వే పూర్తైన తర్వాత సంబంధిత గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం కావాలని సీఎం జగన్ ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లోని సిబ్బంది మిగతా 2లో..



## వైట్‌హౌస్‌ను ఖాళీ చేసి వెళ్లిపోయిన ట్రంప్

**అమెరికా, జనవరి 20 :** డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌ను ఖాళీ చేశారు. ఫ్లోరిడాలోని తన ఇంటికి ట్రంప్ దంపతులు బయల్దేరారు. బైడన్ ప్రమాణ స్వీకారానికి ముందే ట్రంప్ వైట్‌హౌస్ ఖాళీ చేయడం గమనార్హం. రాత్రి 10.30 గంటలకు అమెరికా కొత్త అధ్యక్షుడిగా బైడన్ ప్రమాణం జరగనుంది. బైడన్ ప్రమాణానికి కూడా హాజరుకాకూడదని ట్రంప్ నిర్ణయించుకున్నారు. సంక్షుభిత రాజకీయ పరిణామాల మధ్య అమెరికా 46వ అధ్యక్షుడిగా జోసెఫ్ రాబినెట్ బైడెన్ జూనియర్ ఉరఫ్ జో బైడెన్ (78) బుధవారం నాడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. నవంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిని తుదిదాకా అంగీకరించకుండా, ఆఖరికి దేశ ప్రజాస్వామ్యసౌధంపైనే దాడికి అనుచరులను పురిగొల్పి– రెండుసార్లు అభిశంసనను మూటగట్టుకున్న డొనాల్డ్ ట్రంప్ స్థానే బైడెన్ ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నారు. అదే కేపిటల్ హిల్ భవన మెట్లపై ఏర్పాటు చేసిన వేదిక నుంచి ఆయన పదవీ ప్రమాణం చేస్తారు. ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన కమలా హారిస్ ఆయన కంటే ముందుగానే ప్రమాణం చేస్తారు. భారతీయ మూలాలున్న కమల ఇక మీదట శ్వేతసౌధంలో అత్యంత కీలకపాత్ర పోషించనున్నారు. ఓ రకంగా ఆమే అన్ని వ్యవహారాల్లో కేంద్ర బిందువు అవుతారు.

## 2022 నాటికి పోలవరంను పూర్తి చేసే దిశలో జగనన్న అడుగులు



- సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడమే తమ ప్రధాన అజెండా..
- రైతుల అభ్యున్నతిలో ఉద్యోగుల పాత్ర కీలకం
- రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి పి.అనిల్ కుమార్ యాదవ్

**విజయవాడ, జనవరి 20 (ప్రజాపాలన) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తామని, 2022 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యసాధనకు వేస్తున్న అడుగులకు ఉద్యోగులు నిర్మాణాత్మకమైన పాత్రను పోషించాలని జలవనరుల శాఖా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ యన్ జివోస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం రూపొందించిన 2021 వార్షిక డైరీని బుధవారం విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో గల రైతు శిక్షణా భవనంనందు రాష్ట్ర మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న తరుణంలో వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో ఉద్యోగులు ఎంతో చిత్తశుద్ధి , అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి అత్యధిక మిగతా 2లో..

## వ్యవసాయ చట్టాలపై కేంద్రం వెనకంజ



**న్యూఢిల్లీ, జనవరి 20 (ప్రజాపాలన) :** రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాలను అనేక ప్రాంతాల రైతులు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్దీ నెలలుగా రైతులు చలిని, ఎండను లెక్కచేయకుండా దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు చేస్తున్నారు. వివాదాస్పద చట్టాలను వెనక్కి తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. దీనికి కేంద్ర మాత్రం ససేమిరా అంటోంది. ఈ క్రమంలోనే మిగతా 2లో..

## టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి పీఏ అరెస్ట్



**తూర్పు గోదావరి, జనవరి 20 (ప్రజాపాలన) :** రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పీఏ చిటికెల సందీప్‌ను పోలీసులు బుధవారం శ్రీశైలంలో అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. హుకుంపేట వినాయకుని విగ్రహానికి మలినం పూసిన ఘటనపై సోషల్ మీడియాలో మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేశాడని సందీప్‌పై ఆరోపణలు వచ్చాయి. అయితే ఇదే ఘటనలో పోలీసులు మొదట టీడీపీ నేత బాబుఖాన్ చౌదరిని అరెస్టు చేశారు. కానీ ఈ అంశంలో బుచ్చయ్య చౌదరీ పీఏ సందీప్ హస్తం ఉందని తెలుసుకున్న పోలీసులు అతన్ని అరెస్టు చేసేందుకు సిద్ధమవ్వగా అప్పటినుంచి అతను పరారీలో ఉన్నాడు. తాజాగా పరారీలో ఉన్న మిగతా 2లో..

నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ..

## నేడు సిఎం జగన్ చేతుల మీదగా ప్రారంభం

- విజయవాడ బెంజ్ సర్కిల్ వేదికగా..

**అమరావతి, జనవరి 20 (ప్రజాపాలన) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తూ తనదైన పాలన అందిస్తున్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన ఆయన.. ముఖ్యమంత్రి అవగానే మిగతా 2లో..

## విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్ర

### సంతబొమ్మాళి ఘటనపై మంత్రి అప్పలరాజు వ్యాఖ్యలు



**తాడేపల్లి, జనవరి 20 (ప్రజాపాలన) :** రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్రలు దాగున్నాయని మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. ఆలయాలపై దాడులు టీడీపీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో జరిగిన ఘటన ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. చంద్రబాబు చేస్తున్న విగ్రహ రాజకీయాల వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ.. సంతబొమ్మాళి మండలంలో నంది విగ్రహాన్ని తొలగిస్తూ టీడీపీ, బీజేపీ కార్యకర్తలు అడ్డంగా బుక్కైనా.. ఆయా పార్టీల నేతలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనలో కుట్రకోణం దాగి ఉందని, ఇందులో పాత్రదారులు టీడీపీ, బీజేపీలకు చెందిన మిగతా 2లో..

## శశికళకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



**బెంగళూరు, జనవరి 20 (ప్రజాపాలన) :** తమిళనాడు దివంగత సీఎం జయలలిత నెచ్చెలి శశికళ బెంగళూరులోని సెంట్రల్ జైలులో అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, వెన్నునొప్పితో బాధపడుతున్న ఆమెను జైలు అధికారులు ఆస్పత్రికి తరలించారు. రాత్రి నుంచి శ్వాసతీసుకోవడంలో కూడా ఇబ్బంది పడటంతో ఆమెకు ర్యాపిడ్ యాంటిజెన్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొవిడ్ నెగెటివ్‌గా తేలింది. అయితే, మరింత కచ్చితత్వం కోసం ఆమెకు ఆర్‌టీ–పీసీఆర్ పరీక్ష చేసినట్టు సమాచారం. మరికొద్ది గంటల్లో నివేదిక వచ్చే అవకాశం ఉంది. జైలులోని ఆస్పత్రిలో చేరే సమయంలో ఆమె రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా మిగతా 2లో..



# 2022 నాటికి పోలవరంను పూర్తి చేసే దిశలో జగనన్న అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యతను ఇచ్చి చిట్ట చివర భూమి వరకూ సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలన్న ధృడసంకల్పానికి జలవనరుల శాఖాధికారులు, సిబ్బంది మరింత సహకారం అందించి జలవనరుల శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయాలని కోరుతున్నామన్నారు. కోవిడ్ కారణంగా రాష్ట్రం తీవ్ర ఆర్థికఇబ్బందులను ఎదుర్కుంటున్నప్పటికీ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలు, ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు సమకూర్చుకుంటూ ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ఉద్యోగుల సమస్యల పై కూడా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, అంచెలంచెలుగా ఉద్యోగుల డిమాండ్లు త్వరలో పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జలవనరుల శాఖ ఉద్యోగుల సంఘం తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే రోజులలో అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లే ధ్యేయంగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ యన్ జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజలను ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించే ఏర్పాట్లుకు ఎంతో వృధాఖర్చు చేయడంతో పాటు ఉద్యోగుల పై అనవసరపు పనిభారాన్ని పెంచడం జరిగిందన్నారు. మాట ఇచ్చిన ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన దివంగత నేత వై.యస్. రాజశేఖర రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు, యువ నేత పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసే ధమ్మున్న ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారనడంలో సందేహం లేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం రైతులకు సాగునీరు అందించడంలో జలవనరుల శాఖ ఉద్యోగులు మరింత సమర్ధవంతంగా సేవలు అందించి ప్రభుత్వ ఆశయాలు సఫలీకృతం చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. ఇటీవల వివిధ శాఖల ఉద్యోగుల డైరీలను ఆవిష్కరించిన సమయంలో ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాల నాయకులతో రానున్న ఆర్థికసంవత్సరంలో ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను అమలు చేయడంతో పాటు సిపియస్ విధానం రద్దుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామి ఇవ్వడం జరిగిందని, డిమాండ్ల పరిష్కారంలో ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపియన్ జివోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యన్. చంద్రశేఖర రెడ్డి, జలవనరుల శాఖ ఇయన్ సి కె. జలంధర్, సి.నారాయణ రెడ్డి, వి.సుధాకర్ బాబు, సిఇ కె.శ్రీనివాస్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరి సిహెచ్. విఆర్ సి. శేఖర్ రావు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జలవనరుల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించండి

(మొదటిపేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పనితీరును స్వయంగా చూసి నేర్చుకునేలా కార్యాచరణ ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎప్పటికప్పుడు సిబ్బందికి వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి నిపుణులు, సీనియర్ అధికారులతో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిబంధనల ప్రకారం చేసే అవకాశం సిబ్బందికి ఉంటుంది. ఇప్పటికే ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం ఉంది, ఇదికూడా కొనసాగేలా తగిన చర్యలు తీసుకోవాలి" అని ఆదేశాలు జారీ చేశారు.

**ఎస్ఓపీ**

సర్వేయరు నుంచి జేసీ వరకూ ఈ ప్రక్రియపై కచ్చితమైన ఎస్ఓపీలు ఉండాలని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేశారు. లంచాలకు తావులేని వ్యవస్థను తీసుకొచ్చే ప్రయత్నంలో భాగమే సరికొత్త వ్యవస్థలు అని, మొబైల్ ట్రైబ్యునల్స్‌పైన కూడా ఎస్ఓపీలను తయారు చేయాలని ఆదేశించారు.

**జనవరి 30 వరకూ ఇళ్ల పట్టాల పంపిణీ పొడిగింపు: సీఎం**

ఇక ఇళ్లపట్టాలకు సంబంధించి... ప్రతి లబ్ధిదారునికి నేరుగా పట్టా పత్రం అందిస్తున్నామని, తన ఇంటి స్థలం ఎక్కడో చూపిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇందుకు బదులుగా.. లబ్ధిదారులకు సంతృప్తి కలిగించేలా కార్యక్రమం కొనసాగించాలని సీఎం జగన్ సూచించారు. "ఇళ్ల పట్టాల పంపిణీని జవనరి నెలాఖరు వరకూ పొడిగించాలి. ఇదొక నిరంతర ప్రక్రియ. ఈ విధానం సమర్ధవంతంగా కొనసాగాలి. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోండి' అని ఆదేశించారు.

## విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలేనని ఆధారాలతో సహా బహిర్గతమైందని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో చంద్రబాబు తీరు.. జల్లెడ వెళ్లి సూదిని వెక్కిరించినట్లుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆదేశాలతోనే ఈ కుట్ర జరిగిందన్నది బహిరంగ రహస్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో ఓ ఎల్లో విలేఖరితో పాటు అచ్చెన్నాయుడు మనుషులు కూడా ఉన్నారని మంత్రి ఆరోపించారు. నిన్న చంద్రబాబు తిరుపతి పార్లమెంటరీ బూత్ కమిటీ జూమ్ మీటింగ్‌లో చేసిన అనేక విమర్శలకు మంత్రి కౌంటరిచ్చారు. కాగా, ఆలయాల దాడులపై ఇప్పటికే 22 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారని మంత్రి స్పష్టం చేశారు. రేపటి నుంచి ఇంటివద్దకే నిత్యవసరాల పంపిణీ కార్యక్రమం సీఎం చేతుల మీదుగా ప్రారంభం కానుందని వెల్లడించారు. దీన్ని పక్కదారి పట్టించేందుకు చంద్రబాబు రకరకాల కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ పర్యటనపై అవగాహన లేని లోకేష్ బాబు ఏదేదో ట్వీట్లు పెడుతున్నారని, ఆయన హెరిటేజ్ పాలు కాక అమూల్ పాలు తాగితే తెలివితేటలు వస్తాయని ఎద్దేవా చేశారు. టీడీపీకి బుద్ధి రావాలని శ్రీరాముడిని, నందీశ్వరుడిని ప్రార్ధిస్తున్నాని మంత్రి పేర్కొన్నారు.

## శశికళకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

(మొదటిపేజీ తరువాయి)

ఉండటంతో కరోనా సోకి ఉంటుందని వైద్యులు అనుమానం వ్యక్తంచేసినట్టు సమాచారం. దీంతో ఆమెను బెంగళూరులోని బోరింగ్ ఆస్పత్రికి తరలించారు. శశికళ ఆరోగ్య పరిస్థితి గురించి జైలు అధికారులు ఆమె లీగల్ టీంకు సమాచారం ఇచ్చారు. అక్రమాస్తుల కేసులో శిక్ష అనుభవిస్తున్న శశికళ జైలు నుంచి ఈ నెల 27న విడుదల కానున్నట్టు ఆమె తరఫు న్యాయవాది రాజా సెంథూరపాండియన్ మంగళవారం వెల్లడించిన విషయం తెలిసిందే.

## టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి పీఏ అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

సందీప్ శ్రీశైలంలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా.. కోర్టు సందీప్‌కు రిమాండ్ విధించింది. కాగా ఈ కేసులో మరికొందరిపై కూడా కేసు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి.

## నేడు సిఎం జగన్ చేతుల మీదగా ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

వాటిని పరిష్కరిస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నారు. నాడు పాదయాత్రలో ప్రజాపంపిణీ వ్యవస్థలో కార్డుదారులు ముఖ్యంగా రోజువారీ కూలీలు, వృద్దులు, రోగులు పడుతున్న కష్టాలను గమనించి సమూలంగా మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ ఇప్పుడు ఆ హామీని కూడా నెరవేరుస్తున్నారు. ఇంటివద్దకే రేషన్ సరుకులు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో భాగంగా మునుపెన్నడూ లేని విధంగా మెరుగుపరిచిన నాణ్యమైన స్వర్ణ రకం బియ్యాన్ని కార్డు దారుని ఇంటి వద్దే మొబైల్ వాహనం ద్వారా పంపిణీ చేయడమే లక్ష్యంగా సంవత్సరానికి రూ. 830 కోట్లు అదనంగా వెచ్చించి ఈ పథకం రూపొందించారు. విజయవాడ బెంజ్ సర్కిల్ వేదికగా గురువారం నాడు (21.01.2021) కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన 2,500 డోర్ డెలివరీ వాహనాలను వైఎస్ జగన్ ప్రారంభించనున్నారు.

## పశ్చిమగోదావరిలో మళ్లీ వచ్చిన వింత వ్యాధి



**ఏలూరు, జనవరి 20 (ప్రజాపాలన) :** పశ్చిమగోదావరి జిల్లాలో మళ్లీ వింత వ్యాధి కలకలం రేపింది. పూళ్ల గ్రామంలో వింత వ్యాధి తో ప్రజలు కింద పడిపోతున్నారు. పంట పొలాల్లో ముగ్గురు రైతులు పనిచేస్తూచేస్తూ పడిపోవడంతో వాళ్లను ఆస్పత్రికి తరలించారు. దాంతో, పూళ్ల గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. గడిచిన రెండు రోజుల్లో అనారోగ్యానికి గురయ్యే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. నడిచే వారు నడుస్తున్నట్టు నిలుచున్న వారు నిలుచున్నచోటే కుప్ప కూలిపోవడం, ఫిట్స్‌తో కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపించడంతో వింత వ్యాధేమోనన్న భయంతో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు.

## ఎస్ఐ సూసైడ్: జైలుకు బ్యూటీషియన్

- వ్యక్తిగత కారణాల వల్లే మరణించాడు
- దేవినేని ఉమ వ్యాఖ్యలను ఖండించిన డీఎస్పీ సత్యానందం





**విజయవాడ, జనవరి 20 (ప్రజాపాలన) :** గుడివాడ టూటౌన్ ఎస్ఐ విజయ్ కుమార్ ఆత్మహత్య కేసులో అతని ప్రియురాలు బ్యూటీషియన్ సురేఖను పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బుధవారం పోలీసులు ఆమెను మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. కాగా గుడివాడలో డీఎస్పీ సత్యానందం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎస్ఐ విజయ్‌కుమార్ ఆత్మహత్య వివరాలు వెల్లడించారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విజయ్ కుమార్ వ్యక్తి గత కారణాల వల్లే మరణించాడని తెలిపారు. పేకాట దాడుల నిర్వహణలో ఒత్తిడిలకు తట్టుకోలేక మృతిచెందాడని మాజీ మంత్రి దేవినేని ఉమా అనడం అవాస్తవమని స్పష్టం చేశారు. దేవినేని ఉమ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన చేసిన ఆరోపణలపై ఆధారాలు చూపించాలని నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. పోలీసులను రాజకీయ లబ్ధికి వాడుకోవద్దని సూచించారు. ఎస్ఐ మృతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ పిల్లి విజయ్‌కుమార్(34)కు రెండున్నర నెలల క్రితం ఏలూరుకు చెందిన యువతితో వివాహమైంది. పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్రస్తుతానికి ఎస్ఐ ఒక్కడే అద్దెకుంటున్నాడు. అతడికి హనుమాన్ జంక్షన్‌లో పని చేస్తున్న సమయంలో సురేఖ అనే బ్యూటీషియన్‌తో పరిచయం ఏర్పడింది. ఆ విషయం తెలుసుకున్న సురేఖ భర్త ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కొంతకాలంవీఆర్‌లో ఉంచారు. తిరిగి గుడ్లవల్లేరులో ఎస్ఐగా బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత మండవల్లిలో పనిచేసిన ఆయన ఇటీవల గుడివాడకు బదిలీ అయ్యారు. కాగా, విజయ్ కుమార్ భార్యను కాపురానికి తీసుకురావద్దని, తనతోనే ఉండాలని సురేఖ తరచూ గొడవ చేస్తుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో సురేఖ.. విజయ్‌కుమార్ అపార్ట్‌మెంట్‌కు వెళ్లి అతనితో ఇదే అంశంపై గట్టిగా ప్రశ్నించినట్లు స్థానికులు చెబుతున్నారు. 'నీవు నీ భార్యకు విడాకులు ఇవ్వని పక్షంలో నేను ఆత్మహత్య చేసుకుని సూసైడ్ నోట్‌లో నీవే కారణమని తెలుపుతాను' అని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఎస్ఐ తన గదిలోని ఫ్యాన్ హుక్‌కు టవల్‌తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## వృషభ రాజుముల బండలాగుడు బలప్రదర్శన గోడపత్రిక ఆవిష్కరణ

### శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట. ప్రజాపాలన :** ఈ నెల 23 నుంచి 29 వరకు జరగనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుముల బండ లాగుడు బలప్రదర్శన పోటీలకు సంబంధించిన పోస్టర్ను మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. గత ఏడాది బలప్రదర్శన పోటీలు విజయవంతం కావడంతో దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ ఏడాది సుమారు 15 లక్షల 60 వేల రూపాయల బహుమతులను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రార్ధనామందిరాలు, దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**రాజుపాలెం, ప్రజాపాలన :** రాజుపాలెం ఎస్.ఐ. కే.అమీర్ అధ్యక్షతన పిడుగురాళ్ళ రూరల్ సి.ఐ. పి వి ఆంజనేయులు గారు ముఖ్య అతిదిగా మండలంలోని దేవాలయాలు, క్రైస్తవ ప్రార్ధనా మందిరాలు, మసీదులు వాటి భద్రత నిమిత్తం వాటి నిర్వాహకులుతో ప్రతి ప్రార్ధనా మందిరము వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన దిగా, ప్రతి గ్రామంలో యూత్ కమిటీ, ప్రొటెక్షన్ కమిటీ లు ఏర్పాటు చేసి దేవాలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఎంతైనా ఉందని తెలియజేస్తూ నోటిసులు జారి చేయటం జరిగింది. మండలంలోని ప్రజలకు ఎటువంటి సహకారం కావాలన్న పోలిసులు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియచేయటం జరిగింది. ఈ కార్యక్రమమును లో రాజుపలెం పోలిసు సిబ్బంది, మండలము లోని ప్రార్ధనా మందిరాల యొక్క నిర్వాహకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలపై కేంద్రం వెనకంజ

(మొదటిపేజీ తరువాయి)

రైతులు, కేంద్ర ప్రభుత్వం మధ్య ఇప్పటి వరకు 9సార్లు చర్చలు జరిగాయి. కానీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో కేంద్రం మరోసారి నేడు 10వ సారి చర్చలు జరిపింది. నేటి చర్చల్లో కేం?ద్రం రైతులకు ఓ ఆఫర్‌ను ప్రకటించింది. వివాదాస్పదంగా మారిన చట్టాలను ఒకటి లేదా రెండు సంవత్సరాలు పాటు నిలిపివేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించినట్లు రైతుల సంఘాల ప్రతినిధి కవిత కూరగంటి బుధవారం మీడియాకు వెల్లడించారు. 'వ్యవసాయ చట్టాలను ఏడాది, ఏడాదిన్నర నిలుపుదల చేస్తామని కేంద్రం ప్రతిపాదించింది. తమ మాట మీద నమ్మకం లేకుండా సుప్రీంలో అండర్ టేకింగ్ ఇస్తామని చెప్పింది. రైతులు, ప్రభుత్వ ప్రతినిధులతో సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేద్దామని ప్రతిపాదించింది. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుందామని చెప్పింది. కేంద్రం ప్రతిపాదనపై రైతు సంఘాల నేతలు రేపు సింఘు బోర్డర్ వద్ద సమావేశమై చర్చించుకుంటాం. ప్రభుత్వ ప్రతిపాదన రైతు ప్రయోజనాలు కాపాడేలా ఉందా లేదా అన్నది చర్చిస్తాం. తదుపరి నిర్ణయాన్ని ఈనెల 22న జరిగే భేటీలో కేంద్రానికి తెలియజేస్తాం. ఈ ప్రతిపాదనతో కేంద్రం దిగొచ్చినట్టే కనిపిస్తోంది' అని కవిత తెలియజేశారు. అయితే మరోసారి జనవరి 22న రైతులతో కేంద్రం చర్చలు జరపనున్నట్లు ప్రకటించింది.

## పెళ్లిలో 53 తులాల నగలు మాయం.. నిందితుడి అరెస్ట్

**విశాఖ, జనవరి 20 (ప్రజాపాలన) :** రిసార్ట్‌లో నిర్వహించిన పెళ్లివేడుకలో జరిగిన చోరీ ఘటనను విశాఖ పోలీసులు చేధించారు. పెళ్లివేళ వధువుకు చెందిన యాభై మూడు తులాల బంగారాన్ని పాత నేరస్తుడే చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. విశాఖలోని ఓ రిసార్టులో మరికొద్ది సేపట్లో వివాహతంతు జరగాల్సి ఉండగా పెళ్లికూతురు నగలు మాయం కావడం కలకలం రేగిన సంగతి తెలిసిందే. వధువును అలకరించేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో ఆభరణాలన్నీ మాయమవ్వడంతో పెళ్లికూతురు కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అయితే పెళ్లి కొడుకు కుటుంబ సభ్యులు మాత్రం పెద్ద మనసు చేసుకొని నిరాడంబరంగానే పెళ్ళికి అంగీకరించారు. మొత్తానికి పెళ్లయితే జరిగింది. విశాఖలోని అనకాపల్లి మండలం మునగపాక గ్రామానికి చెందిన అలేఖ్యకు అదే గ్రామానికి చెందిన యువకుడితో డిసెంబర్ నెల 24వ తేదీన సాయి ప్రియ రిసార్ట్స్ లో వివాహం జరిపించేందుకు నిశ్చయించారు. పెళ్లికూతురు అలంకరించే సమయంలో చూస్తే 53 తులాల బంగారం మాయం అయ్యింది. దీంతో అలేఖ్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల ప్రాథమిక విచారణలో రిసార్ట్‌లోని సీసీ ఫుటేజ్‌లో ఎలాంటి దృశ్యాలు కనిపించలేదు కానీ రిసార్ట్స్ వెనక కిటికీ తొలగించి ఉన్నట్టు గుర్తించారు. దీంతో అటుగా దారితీసిన దాదాపు కిలోమీటరు దూరం సి సి ఫుటేజ్ ను పోలీసులు పరిశీలించారు. ఈ పరిస్థితుల్లో దాదాపు 300 మందిని పోలీసులు విచారించగా కొంత క్లూ లభించింది. ఒడిస్సా కి చెందిన గంగాధర్ అనే పాత నేరస్తుడు సీసీ కెమెరాలో కనిపించడంతో అతన్ని విచారించారు. కోవిడ్ ముందు వరకు విశాఖలోని హెూటల్లో పని చేసిన గంగాధర్ ఉపాధి కోల్పోవడంతో దొంగతనాలు ప్రారంభించాడు.ఆ క్రమంలో సాయి ప్రియ రిసార్ట్స్ వద్ద రెక్కీ నిర్వహించి పెళ్లికూతురు అలేఖ్య కుటుంబానికి చెందిన యాభై మూడు తులాల బంగారాన్ని చోరీ చేశాడు. అందులో మూడు తులాల బంగారాన్ని వదిలిపెట్టి మిగతా బంగారాన్నంతా ఎత్తుకెళ్లాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి చోరీని చేధించారు. పెళ్లికూతురికి చెందిన 53 తులాల బంగారు ఆభరణాలు దొరకడంతో ఇరువురి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం



**రొంపిచర్ల, ప్రజాపాలన :** రొంపిచర్ల మండలంలో గోగులపాడు గ్రామంలో బుధవారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్–చార్జ్ డా.చదలవాడ అరవిందబాబు పర్యటించారు.ఆ గ్రామానికి విచ్చేసిన డా.అరవింద బాబుకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఏసోబు కుమారుడు స్వామిదాసుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. పేదరికం కారణంగా ఆర్థిక స్థోమత లేక గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న డా.అరవింద బాబు ఆ కుటుంబమును పరామర్శించి గుంటూరులో గల కార్పోరేట్ హాస్పిటల్ లో వైద్యము కొరకు ఆర్థిక సహాయాన్ని ఏసోబుకు అందజేశారు.ఈ సందర్భంగా డా.అరవింద బాబు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న టీడీపీ నాయకులు,కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు బాధపడుతున్న ఏసోబు కుమారుడు స్వామిదాసుకు వైద్యం నిమిత్తం అయ్యే నగదును ఇచ్చిన మాట ప్రకారం అందచేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,గోపు నరసింహారావు,ముండ్రు శివ కోటేశ్వరరావు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రేపల్లే వారి సహకారంతో..



**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల రెడ్ క్రాస్ అంగన్వాడి శిక్షణ కేంద్రాల యందు విటమిన్ ఏ, ఆల్బెండాజోలు టాబ్లెట్స్ అంధత్వ నివారణ , నులిపురుగుల నుండి రక్షణకు 3 సెక్టర్స్ కు అందించటం జరిగింది .ఈ సందర్భంగా కోవిద్ వాక్సినేషన్ పై అపోహలు పోగొట్టి అవగహన కల్పించి ప్రజలు వాక్సినేషన్ నందు పాల్గొనే దిశగా జాగృత పరచటానికి సూచనలివ్వటం జరిగింది. సీడీపీఓ బి శైలజ, రాజ్యలక్ష్మి, పద్మ, అంగన్వాడి టీచర్లు రెడ్ క్రాస్ కార్యదర్శి నారాయణ భట్ , సహకార్యదర్శి ఎండీ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకి జరిగిన అన్యాయానికి 400 రోజులు

- కర్కశంగా రైతులపై కులముద్ర వేసి హింసించారు!
- మహిళలను దూషించారు!
- ఆడవాళ్ళు ముసలి వాళ్ళు అని తేడా లేకుండా పోలీసు బూట్లతో తొక్కించారు!
- లెక్క రాయడమే కాదు, సరిచేసే రోజు కూడా వస్తుంది!



**సత్తెనపల్లి, ప్రజాపాలన :** అమానవీయం..ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు రాజధానుల విషయాన్ని విరమించుకోవాలని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అమరావతి రైతులకు సంఘీభావం తెలుపుతూ వారు మాట్లాడారు ... ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి %ూవీజ% మాజీ చైర్మెన్ సయ్యద్ పెద్ద కరిముల్లా ,రాజుపాలెం %ూవీజ% మాజీ చైర్మెన్ పూజల వెంకటకోటయ్య రాజుపాలెం మాజీ కన్వీనర్ అంచుల నరసింహారావు ఐ ప్రదాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి,ఏరియా హాహాస్పిటల్ కమిటి మాజీ చైర్మెన్ కంభాల వెంకటేస్వరారావు,గజాన్ననా,యర్రా వెంకటేస్వరారావు, పూర్ణ, సైదా,జానూ బాబు,గుర్రం వెంకటేశ్వర్లు,జగన్నాధం,బండారు నాగరాజు, ముస్తఫా, స్టార్ శుభాని, పోతుగాంటి నరసింహారావు,శ్రీను,గాదే ఆంజనేయులు,జిర్రా చిట్టి,మస్తాన్,అశోక్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

### బాపట్ల ఆర్టిఓ సత్యనారాయణ ప్రసాద్




**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల లోని బాపట్ల ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ మాసోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా బాపట్ల శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి తో పాటుగా గుంటూరు ఉపరవాణా కమీషనర్ ఇ.మీరా ప్రసాద్ కూడా పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ ఈ రోజు రోడ్డు మీద ప్రయాణాలు చేసే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు రవాణా భద్రత లకు సంబంధించి తగిన జాగ్రత్తలు పాటించాలని, అలాగే వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తే ఏదైనా అనుకోకుండా ప్రమాదాలు జరిగినపుడు ప్రాణనష్టం కలుగకుండా ఉంటుందని అన్నారు. అలాగే వాహనదారులు మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని, దానివలన ఎదురుగా వచ్చే వాహనాదారులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. పోలీసు వారి నిబంధనలకు లోబడి రోడ్డుపై యువత వాహనాలను జాగ్రత్తగా నడపాలని, మీ కోసం ఇంటిదగ్గర మీ తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారనే విషయాన్ని ప్రతిఒక్కరూ కూడా గుర్తుంచుకోవాలన్నారు, ఆర్ టీ ఏ శాఖాధికారులు కానివ్వండి, పోలీసు అధికారులు కానివ్వండి తప్పనిసరిగా వాహనదారుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారికి భద్రత కల్పిస్తూ సరైన మార్గదర్శకాలని ఎన్నుకొని వాటిని తూ చా తప్పకుండా పాటించాలని అన్నారు. వాహనదరులలో ఎవరైనా నియమ నిబంధనలను అతిక్రమించి వాహనాలను వేగంగా నడిపితే అట్టివారిపై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటే ప్రతి ఒక్కరూ సురక్షితంగా క్షేమంగా తమ ఇళ్ళకు చేరుకుంటారని హితవు పలికారు. ఈ సందర్భంగా గుంటూరు రవాణా కమీషనర్ ఇ.మీరా ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజు 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులకు సరైన సూచనలను, సలహాలను అందించి ప్రజల క్షేమం కోరుతూ తమ విలువైన సేవలను అందిస్తున్న గౌరవ ఉపసభాపతి కోన రఘుపతి అభినందనలు తెలియజేశారు. సరిగ్గా వాహనాలు నడిపే వారికే డ్రైవింగ్ లైసెన్సులను ఇవ్వాలని ఆర్టీఏ అధికారులను కోరారు. అలాగే యువత అతివేగంగా వాహనాలు నడుపకుండా కట్టడి చేయాలని పోలీసు అధికారులను సూచించారు. అనంతరం ఉపసభాపతి కోన రఘుపతి ని ఘనంగా సన్మానించి 32 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కరపత్రాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్ సేఫ్టీ ర్యాలీను నిర్వహించి కళాశాల నుంచి పాత బస్టాండు వరకూ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మాసోత్సవాల కార్యక్రమంలో ఉపసభాపతి కోన రఘుపతి తో పాటుగా బాపట్ల వైయస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాశ రావు, బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి సత్యన్నారాయణ ప్రసాద్, బాపట్ల ఆర్ట్స్ & సైన్స్ కళాశాల సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ సారా నివేదిత, యన్ సి సి విద్యార్థిని విద్యార్థులు, టి కృష్ణమూర్తి, ఆర్టీసీ డిపో మేనేజర్ కె పెద్దిన శెట్టి, పట్టణ డిఎస్పీ ఎ శ్రీనివాసరావు, పట్టణ & రూరల్ సిఐ లు బి అశోక్ కుమార్, కె శ్రీనివాసరెడ్డి, పట్టణ ఎస్ఐ షేక్ రఫీ పాల్గొన్నారు.

# ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ పంపిణి








**కారంపూడి, ప్రజాపాలన :** కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం మండల కేంద్రమైన కారంపూడి గాదెవారిపల్లి పి.హెచ్.సి పరిధిలో బుధవారం కోవిడ్ టీకా పంపిణి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం మండల టాస్కోఫర్స్ కమిటీ చైర్మన్ తహసీల్దార్ జె. ప్రసాదరావు, ఎం పి డి ఓ బాలునాయక్‌ల ఆధ్వర్యంలో జరిగింది ముందుగా ఆరోగ్య సిబ్బందికి టీకాలను వేశారు ప్రాథమిక వైద్య అధికారులు మొదటిరోజు మండలంలో 42 మందికి టీకా ఇవ్వాలని ప్రభుత్వం టార్గెట్ నిర్ణయించింది టార్గెట్‌ను పూర్తి చేసేందుకు పిఎచ్‌సి అధికారులు విశేషంగా కృషిచేస్తున్నారు ఎవరైతే కోవిడ్ యాప్‌లో పేర్లు నమోదు చేసుకుంటారో వారికీ మాత్రమే వ్యాక్సిన్ వేయబడుతుంది అని వైద్య అధికారులు తెలియజేసారు ఇదిలా ఉండగా గత ఏడాది కాలం నుండి కోవిడ్ భయంతో బిక్కు బిక్కు మం టూ బ్రతికిన ప్రజలకు వ్యాక్సిన్ రాకతో కొంత ఉపశమనం కలిగింది. ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగానే వైద్య అధికారులు వ్యాక్సిన్ ను పంపిని చేస్తున్నారు ఇదిలా ఉండగా కరోనా వ్యాక్సిన్ వేయించుకోవడానికి ప్రభుత్వ జాబితాలో పేర్లు ఉన్నవాళ్లు చాలా మంది వ్యాక్సిన్ వేయించుకునేందుకు భయపడుతున్నారు ఈ వ్యాక్సిన్ వల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయి అనే భయం వారి మదిలో గట్టిగ నాటుకుపోయింది వ్యాక్సిన్ వేయించుకున్నవారికి ఎటువంటి ఇబ్బంది కలగదు అని వైద్య అధికారులు వారికీ తెలియజేస్తూ టీకాలను వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి బాలకిషోర్ నాయక్, హెల్త్ సూపెర్వైసేర్ పట్టాభి, పంచాయతీ కార్యదర్శి కాశీ. విశ్వనాథం, ఏఎన్ఎం లు, ఆరోగ్య మిత్ర మైలా. శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలు పీహెచ్‌సీలో కోవిడ్ 19 మొదటి వ్యాక్సిన్



**చేబ్రోలు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కోవిడ్ 19 మొదటి వ్యాక్సిన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి చేబ్రోలు తాసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి కోవిడ్ 19 వ్యాక్సిన్ వేయటం ప్రారంభించినప్పటికీ చేబ్రోలు మండలం మాత్రం బుధవారం ప్రారంభించామని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించి వ్యాక్సిన్ వేసుకోవాల్సిన గా కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కిషోర్, అతని సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, స్థానిక వైయస్ ఆర్ సీపీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, కొలకలూరి బుల్లి బాబు, నేలటూరి రఘు, కొల్లి శేషిరెడ్డి, అంజి రెడ్డి, అప్పి రెడ్డి, గైరుబోయిన వెంకటసుబ్బయ్య, చల్లా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు

## బహుజన వాలంటరీ ఫోర్స్ బివిఎఫ్ రొంపిచర్ల మండల కన్వీనర్ గా ఎలీషా



**రొంపిచర్ల, ప్రజాపాలన :** రొంపిచర్ల మండలం బహుజన వాలంటరీ ఫోర్స్ బి వి ఎఫ్ రొంపిచర్ల మండల కన్వీనర్ గా సంతగుడిపాడు గ్రామానికి చెందిన వర్ల ఎలిషా నీ నియమిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొంత నాగేశ్వరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కుమారి మాయావతి ని ప్రధానమంత్రి చేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని ఈ పోరాటంలో బహుజన వాలంటీర్స్ కృషి మరువలేనిదని తెలిపారు. ఎలీష మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన బూదాల బాబురావు కి బూదాలసామేలు కి కృతజ్ఞతలు తెలుపుతూ నా ప్రాణం ఉన్నంత వరకు బహుజన్ సమాజ్ పార్టీ కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూదాలబాబురావు ,నియోజకవర్గ అధ్యక్షులు ఫ్రాంక్లిన్ బి వి ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బూదాలసామేలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాలపాడు, బలిజెపల్లి, కొత్తూరు గ్రామాల్లో జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ



**రాజుపాలెం, ప్రజా పాలన :** జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు అంబటి రాంబాబు ,పాల్గొన్న వైసీపీ నాయకులు,తడిశెట్టి మురళి , నిమ్మకాయ రాజా నారాయణ ,బాసు లింగారెడ్డి ,మర్రి సుబ్బారెడ్డి ,కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ,దొంతిరెడ్డి సునీత రెడ్డి ,తోట లక్ష్మీనారాయణ ,తోట ప్రభాకర్ ,గౌతకట్ల గురవైయ్య , వెంకటేశ్వర్లు,జానీ,నందగోపాల్ ,సుభాని,బత్తుల రామస్వామి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సేఫ్ డ్రైవింగ్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడవచ్చు

### -ఆర్. మనోహర్ రెడ్డి చీఫ్ ఇంజినీర్







**నరసరావుపేట. ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రత లో భాగంగా రహదారి భద్రత కోసం డ్రైవర్లు సేఫ్ డ్రైవింగ్ చేయాలి అని చీఫ్ ఇంజినీర్ ఆర్. మనోహర రెడ్డి బుధవారం నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో గుంటూరు అనంతపురం రాష్ట్ర రహదారిపై ట్రక్ డ్రైవర్లు తో కలసి మాట్లాడేరు అని రోడ్ సేఫ్టీ ఎన్జీఓ సభ్యులు ఆర్. బంగారయ్య తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి రహదారుల నిర్మాణం జరుగుతుంది అని, తాను ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించే సమయంలోనే ఈ యొక్క గుంటూరు అనంతపురం రహదారి విస్తరణ పనులు జరిగాయని ఈ రోజు ఈ యొక్క రహదారి వాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. రహదారుల అభివృద్ధి తో పాటు వాహనాలు నడిపే వారు కూడా జాగ్రత్తలు పాటించాలి అని, నిన్న ఢిల్లీలో జరిగిన ముప్పయి రెండవ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య మాట్లాడుతూ దేశంలో కరోనా మరణాలు కంటే రోడ్డు ప్రమాదాల మరణాలు ఎక్కువగా ఉన్నాయి అని తెలుపుతూ తమిళనాడు తరహాలో రోడ్డు ప్రమాదాల నివారణకు యన్ జి. ఓ ల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముప్పయి రెండవ జాతీయ రహదారి భద్రతా నినాదం ఐన సడక్ సురక్షా జీవన్ రక్షా అనే నినాదం గురించి తెలిపారు. అనంతరం ట్రక్ డ్రైవరుకి రోడ్డు సేఫ్టీ పోస్టర్ అందజేశారు ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్ జి సభ్యులు బాషా బంగారయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 21 జనవరి 2021

# స్మృతిగా మిగిలిన చైతన్యచరిత్ర

చరిత్రను ముఖ్యంగా నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను అన్ని కోణాల నుంచి స్వానుభవంతో విశ్లేషించి, వివరించే స్వాతంత్ర్య యోధులు బూర్గుల నర్సింగరావు అదే చరిత్రలో భాగమైపోయారు. కురుక్షేత్రం మధ్య యుద్ధరేఖ గీసిన తర్వాత అటు పక్క తాత, గురువు, అన్న ఎవరున్నా గురి చూసి గుండెల్లో బాణం కొట్టాలని బోధించిన గీతకారుణ్ణి అనుసరించి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పెదనాన్న అయిన బూర్గుల రామకృష్ణారావు మీదనే పర్జన్య శంఖాన్ని పూరించారు నర్సింగరావు. ఫలితంగా పెదనాన్న ప్రభుత్వం జారీ చేసిన అరెస్ట్ వారెంట్‌తో 1949లో చంచల్‌గూడలో జైలుశిక్ష అనుభవించారు.

పెదనాన్న రామకృష్ణారావు, తండ్రి వెంకటేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం వల్ల చిన్ననాడే ఆయనలో సామాజిక చింతన మొదలయింది. పైనున్న బ్రిటిష్ పాలకుల ఆదేశాలతో కళ్లెం లేని ఆర్థిక దోపిడీ, గ్రామాల్లో రజాకార్ల అరాచకాలు, నిజాం కోసం కేవలం పన్ను వసూలుదారులుగా మారిన ఫ్యూడల్ దొరల దోపిడీ మధ్య గ్రామీణ రైతాంగం నలిగిపోతున్నా, కాంగ్రెస్ పార్టీ శాంతిమంత్రం జపించడం నరసింగరావు లేతమనసుకు నచ్చలేదు. ఫలితంగా ఆయన సాయుధ రైతాంగ పోరా టానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడైనారు. వివేకవర్ధని కాలేజీలో, నిజాం కాలేజీలో చదువుతుండగానే ఆల్ హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించి, నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ఊరేగింపులు, సభలు నిర్వహించారు. కోఠీలో బ్రిటీష్ రాజప్రతినిధి రెసిడెంట్ ఇంటికి సరిగ్గా ఎదురుగా హస్మత్ గంజ్‌లో బ్రిటీష్ సర్కార్‌కు, నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా 1948లో పెద్ద సభ జరుపగా పోలీసులు ముట్టడించి రెండు గేట్లు మూసివేశారు. జలియన్ వాలాబాగ్ వలె సభికులపై కాల్పులు జరపాలని పోలీసులు కుట్ర పన్నితే నర్సింగరావు చాకచక్యంగా ఒక్కొక్కరినే సన్నటి గల్లీ నుంచి బయటకు పంపించారు.

బూర్గుల రామకృష్ణారావు సన్నిహితుడైన ప్రముఖ జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ నిజాం అరాచకాల మీద తన ఇమ్రోజ్ (నేడు) పత్రికలో పుంఖానుపుంఖాలుగా వెలువ రించే వార్తా కథనాలు చదివి నర్సింగరావు ఆవేశప డేవారు. ‘గదోంకీ బిర్యానీ, దోబియోంకీ పరేషానీ’ అనే శీర్షికతో వార్త ప్రచురించిన తర్వాత ఆగ్రహించిన రజాకార్లు బర్కత్‌పురాలో షోయబుల్లాఖాన్ మీద దాడి చేసి చేతులు నరికి హత్య చేయడానికి పొరుగునే ఉన్న నర్సింగరావు ప్రత్యక్ష సాక్షి. సాయుధులైన శత్రువులను సాయుధంగానే ఎదుర్కోవాలని నమ్మి ఆయన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి హైదరాబాద్‌లో మద్దతు కూడగ ట్టారు. తెలుగు భాషను అణగదొక్కి అధికార భాషగా ఉర్దూను ప్రోత్సహించి ఉత్తరాది వారికే నిజాం సర్కారు ఉద్యోగాలు కట్టబెట్టడంతో స్థానికులకే ఉద్యో గాలంటూ ముల్కీ ఉద్యమం ఆరంభించారు. నిజాం తర్వాత రామకృష్ణారావు హయాంలో కూడా 1952లో ముల్కీ ఉద్యమానికి బూర్గుల నాయకత్వం వహించారు. విద్యార్థుల ఊరేగింపుపై ముస్లిం జంగ్ వంతెన వద్ద పోలీ సులు జరిపిన కాల్పుల్లో 13 మంది చనిపోవడంతో రామ కృష్ణారావు ప్రభుత్వం సంక్షోభ పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చింది.

కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా ఉన్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య 1955లో లక్నోలో నిర్వహించిన సమావేశంలో తొలి అధ్యక్షుడిగా నర్సింగరావు ఎన్నికయ్యారు. ప్రముఖ వైద్యురాలు మంగూతను 1957లో ఆయన కులాంతర వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత కొంతకాలం ఇంగ్లాండ్‌లో ఉన్నత విద్యను అభ్యసించి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి పలు కళాశా లల్లో రాజనీతి శాస్త్రం అధ్యాపకుడిగా పని చేశారు. పలు ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని తమ స్వగ్రామం బూర్గుల అభివృద్ధికి కృషి చేశారు. గ్రామంలో హైస్కూల్, ప్రాథమిక విద్యాకేంద్రం, అంగన్‌వాడీల స్థాపన కోసం వందలాది ఎకరాల భూమిని దానం చేశారు. ఆయన పోరాటాల ఫలితంగా బూర్గులలో రైల్వేస్టేషన్ ఏర్పాటు అయింది. ఒక స్పిన్నింగ్ మిల్లు, చిన్న జౌళి మిల్లు ఏర్పాటయ్యాయి. అనేక స్వచ్ఛంద సంస్థలు గ్రామానికి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాయి.

విద్యార్థి ఉద్యమం నుంచి ఆయన కార్మికోద్యమంలోకి దూకారు. అధ్యాపకుడిగా కొనసాగుతూనే కార్మికసంఘాలతో మమేకమయ్యారు. ఏఐటీయుసీ నాయకునిగా కోఠీ లోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం నుంచి కార్మికుల ఊరేగింపుకు నాయకత్వం వహిస్తే ఐఎన్‌టీయుసీ నేతలు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన నర్సింగరావుకు ఆస్పత్రిలో ఐఎన్‌టీయుసి నేత సంజీవరెడ్డి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది.

రామకృష్ణారావు తర్వాత వచ్చిన ఏ ముఖ్యమంత్రినీ నర్సింగరావు వదిలిపెట్టలేదు. తెలంగాణ తొలి దశ ఉద్యమంపై 1969లో మేధావులతో చర్చలు జరిపారు. తెలంగాణ పట్టభద్రుల సంఘం స్థాపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి 1994 నుంచి బాసటగా నిలిచారు. ఆర్థిక సరళీకరణ విధానాలతో ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వల్ల కొత్తూరు, పఠాన్‌చెరు, ఆజామాబాద్, కాటెదాన్, సనత్‌నగర్, ఉప్పల్, చెర్లపల్లి పారిశ్రామికల వాటికల్లో పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతబడుతుంటే, గ్రామాల్లో వ్యవసాయోత్పత్తి నాశనం అవుతుంటే, ప్రతిఘటనగా ఆరంభమైన తెలంగాణ ఉద్యమానికి తాత్విక పునాది వేశారు. ఉద్యమాన్ని తన ఆటపాటలతో ఉత్తేజపరుస్తున్న బెల్లి లలితను సర్కారు గూండాలు హత్యచేసి 17 ముక్కలు చేసి పారేస్తే తల్లడిల్లిన నర్సింగరావు పురానాపూల్‌లో విప్లవకవి ఎంటీ ఖాన్ ఇంట ఉద్యమకారులను పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడినుంచే ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ బయల్దేరి భువనగిరిలో ధైర్యంగా సభలు, ఊరేగింపులు నిర్వహించారు. విప్లవోద్యమాల మూలంగా ఎంటీఖాన్ మాటిమాటికి జైలు పాలై ఉద్యోగం పోగొట్టుకుంటే తాను సంపాదకుడిగా ఉన్న ఇంగ్లీష్ పత్రిక ‘న్యూస్ టైం’లో సంపాదకీయాలు రాసే బాధ్యతను అప్పజెప్పారు. టీచర్‌ను పాత్రికేయుడిగా మార్చి, బతకలేని బడి పంతులును బతకరాని పాత్రికేయునిగా మార్చాను అని ఖాన్ మీద నర్సింగరావు జోకు వేసేవారు.

ఇంగ్లిష్, ఉర్దు భాషల సొగసు అవగతం చేసుకున్న నర్సింగరావు ఇల్లు సాహితీవేత్తలు, కళాకారులు, కవులు, మేధావులతో కళకళలాడుతుండేది. మగ్దూం మొహియుద్దీన్, సత్యనారాయణ రెడ్డి, రాజబహదూర్ గౌర్, నటి షబానా ఆజ్మీ తండ్రి, ప్రముఖ ఉర్దూకవి కైఫీ ఆజ్మీ ఆయన భార్య, షౌకత్ ఆజ్మీ, జవ్వాద్ రజ్వీ, సరోజినీ నాయుడు కుమారుడు డాక్టర్ జయసూర్య, ప్రముఖ సర్జన్ సి.రాజగోపాలన్, డాక్టర్ సత్యపాల్ తులి, డాక్టర్ కన్నబీరన్, కాళోజి వంటి బుద్ధిజీవులతో, ఉద్యమకారులతో నిరంతరం చర్చోపచర్చలు జరిపేవారు.

ఈ మహామహులు ఈ తరానికి తెలియకపోవచ్చు కానీ వీరి పోరాటాల వల్లనే నేడు సమాజం ఈ మాత్రమైనా కుంటుతున్నది.

తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత పోరాట లక్ష్యాలు నెరవేరాయా? అని తరుచూ వాదోపవాదాలు సాగేవి. రజాకార్ వ్యతిరేకోద్యమం తర్వాత 1948 సెప్టెంబర్ 17న జరిగింది తెలంగాణ విలీనమా? విమోచనా? విద్రోహమా? అని ప్రతిసారీ మీమాంస తలెత్తేది. ఒక్కొక్క పార్టీది ఒక్కో వైఖరైతే, నర్సింగరావు మాత్రం మూడూ నిజమేనని సమాధానం చెప్పేవారు. హైదరాబాద్ రాష్ట్రం భారత రిపబ్లిక్‌లో విలీనం వాస్తవమే కదా అనేవారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి కూడా నిజమే కదా! అని ముక్తాయించేవారు. ‘ఐతే పోరాట లక్ష్యం నెరవేరలేదు, అమరుల త్యాగఫలం నిష్ప్రయోజనం అయింది. ఒక్క రజాకార్‌కు కూడ శిక్ష పడలేదు. నిజాం చివరి ప్రధాని లాయక్ అలీ, కాశీం రజ్వీ సగౌరవంగా పాకిస్థాన్ పారిపోయేటట్లు ప్రభుత్వమే సౌకర్యం కల్పించింది. బైరాన్‌పల్లిలో వంద మంది రైతులను కాల్చి చంపి వారి భార్యల బట్టలు విడిపించి బతుకమ్మలు ఆడించిన ముష్కరులకు శిక్షలు పడ్డాయా? పక్కనే కూటిగల్లులో 40 మంది గ్రామీణులను కాల్చిచంపిన నరహంతకులు గాంధీ టోపీలు ధరించి సగౌరవంగా మన మధ్యనే తిరుగాడుతుంటే మన రక్తం సలసల మసలదా? గుండ్రాంపల్లిలో 200 మందిని చంపి బావిలో పడేసిన దుర్మార్గులను పట్టుకోవడానికి కనీసం నామమాత్రంగానైనా ప్రయత్నం జరిగిందా? దున్నేవానికే భూమి నినాదంతో పోరాటం మొదలైతే రైతుకు, రైతుకూలీకి నిలవ నీడ కూడా లేకుండా పోయింది’ అని జైని మల్లయ్య గుప్తతో కలిసి ఆయన వాపోయేవారు. తెలంగాణ పల్లెలు నిర్ధూమధామం చేసిన వారికి అండగా నిలిచిన నిజాంకు ప్రభుత్వం రాజ్‌ప్రముఖ్‌గా సింహాసనం వేసి రాజ్‌భవన్‌లో 1956 వరకు విరాజితులను చేశారు. అంతేకాకుండా, ఆయనకు భారీ మొత్తంలో రాజభరణం కూడా అందజేసేవారు. నిజాం దురాగతాల మీద పోరాటం చేసిన వారిని నమ్మించి బంధించి, జైళ్లలో ఏళ్లతరబడి పెట్టారు. నల్లా నర్సింహులు వంటి యోధుణ్ణి 1959 వరకు జైలులో బంధించడం విద్రోహం కాదా అని ఆయన తరుచూ ప్రశ్నించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ వారికి ఇదే గతి పునరా వృతమవుతుంది. ఏ ఆంధ్రుల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారో, అదే ఆంధ్రులకు కాంట్రాక్టులు కట్టబెడతారు, ప్రభుత్వ భూములు అప్పచెబుతారు అని ఆనాడే నర్సింగరావు భవిష్యవాణి పలికారు.

తెలంగాణ చరిత్ర గురించి, పోరాట వివరాల గురించి ఏ సందేహం కలిగినా ఆయన తడుముకోకుండా వివరాలు ఏకరువు పెట్టేవారు. ఎప్పుడూ తన వాదమే సరైనదనే పంతానికి పోయేవారు కాదు. వయసులో చిన్న వాళ్లమైనా మా వాదం శ్రద్ధగా వినేవారు. ‘ఇక నన్ను నేను సవరిం చుకుంటున్నాను’ అని సహృదయంతో చెప్పేవారు. తన సమకాలికులు ఒక్కొక్కరు గతించిపోతుంటే తల్లడిల్లే వారు. ఆయన కూడా చరిత్రలో లీనం కావడంతో చరిత్ర గురించి సందేహాలు తీర్చేవారు కరువైనారనే బాధ ఎన్నటికీ తీరనిది.

# ‘ఆత్మనిర్భర్’ లక్ష్యంగా కొత్త బడ్జెట్




కేంద్రఆర్థికమంత్రి ఏటా ప్రవేశపెట్టే సాధారణ బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలూ ఆసక్తి చూపడం కద్దు. ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2021 - 22 ఆర్థిక సంవత్సర బడ్జెట్ మరింత ప్రత్యేకమైనదిగా అందరూ పరిగణిస్తున్నారు. అవును, రాబోయే బడ్జెట్ ప్రత్యేకమైనది. ఎందుకంటే అది కేవలం ప్రభుత్వ ఆదాయ వ్యయాలు, చెల్లింపులు, అప్పుల అంచనాలకు మాత్రమే పరిమితమయ్యేది కాదుబీ వినియోగం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలలో ప్రభుత్వ వ్యయాలతో పాటు, కొవిడ్- 19 మహమ్మారి సృష్టించిన అనిశ్చితల నేపథ్యంలో ప్రజల మనో వైఖరులను ప్రభావితం చేసే అనేక విషయాలను నిండుగా ప్రతిబింబిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొవిడ్-19 మహమ్మారి మూలంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్ళలోనూ, ఉపాధి కల్పనలోనూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడమనేది చాలా ముఖ్యమైనది. 2021-22 ఆర్థిక సంవత్సర బడ్జెట్ తయారీలో మూడు ముఖ్యమైన, సున్నితమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంది. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కొవిడ్-19 లాక్‌డౌన్ అనిశ్చితిని ఎదుర్కోవడానికి ప్రకటించిన ‘ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ’ని జాగ్రత్తగా రాబోయే బడ్జెట్‌కు అనుసంధానించాల్సిన అవసరం ఉంది. అర్హులైన పేదలకు సహాయం అందిస్తూనే, ఉత్పాదకత పెంచి స్వయం సమృద్ధ భారత్‌గా మార్చుడానికి ఆ ప్యాకేజీతో నాంది పలకడం జరిగింది. బ్యాంకింగ్ రంగంలో అవలంబించిన నిర్మాణాత్మక సంస్కరణలు, ఎఫ్‌డిఐలో సంస్కరణలు, ఆటోమొబైల్‌లో సంస్కరణలు, వస్త్ర ఉత్పత్తుల రంగాలు, ఎన్‌బిఎఫ్‌సిల కోసం చేపట్టిన సంస్కరణల ఫలితాలు మహమ్మారి కారణంగా ఆశించిన స్థాయిలో లేవు. కాబట్టి ఈ సంస్కరణలు మరింత పటిష్ఠంగా అమలు జరిగే విధంగా రాబోయే బడ్జెట్ ఉండి తీరాలి. రెండవ అంశం- గత ఏడాది ఆర్థికమంత్రి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడుతూ 100 లక్షల కోట్ల రూపాయల విలువైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి వివిధ పథకాలు, కార్యక్రమాలు, వాటిని అమలుపరిచే పద్ధతులు, విధానాలను ప్రకటిస్తూ, వచ్చే 5 సంవత్సరాలలో దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దేందుకు లక్ష్య నిర్దేశం చేశారు. ముఖ్యమైన మూడవ అంశం- అన్‌లాక్ ప్రక్రియలో భాగంగా 21 కోట్ల కోట్ల ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ. ఆర్థిక వ్యవస్థ వృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ (స్వయంసమృద్ధ భారత్)కు ఇది చాలా కీలకం. రాబోయే బడ్జెట్ కోసం దేశంలోని వివిధ వర్గాల నుంచి సమాచారం సేకరించేటప్పుడు, ఈ సారి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సాధారణ దృక్పథానికి అదనంగా చర్యలు తీసుకోవడంపై గణనీయమైన శ్రద్ధ చూపవచ్చు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత తరువాత, 2014 నుంచి ఈ ప్రక్రియ నిరంతరంగా సాగుతున్నప్పటికీ, ప్రస్తుత అసాధారణ సవాళ్ళ నెదుర్కొనేందుకు దాని ఆవశ్యకత మరింత ఎక్కువగా ఉంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2020-21) వాస్తవ గణాంకాలను అసలు బడ్జెట్, సవరించిన బడ్జెట్ అంకెలతో విశ్లేషించడం చాలా అవసరం. అయితే 4వ త్రైమాసికం పురోగతిలో ఉన్నందున వాస్తవ గణాంకాలను పొందడానికి ఇంకా 3 నెలల సమయం ఉంది. 2021-22 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ తయారీ ప్రక్రియలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి, రెండవ త్రైమాసికాలలోని అన్ని అసమానతలను కొలిచిన తరువాత 2020-21 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ గణాంకాలు నిర్ధారించబడతాయి. మహమ్మారి కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వసూళ్ళు (రుణాలు కాకుండా) 22.46 లక్షల కోట్లు కాగా, అంచనా వేసిన ఆర్థిక లోటు 3.5 శాతం ప్రకారం 30.42 లక్షల కోట్లు ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు 135 శాతానికి పెరగడంతో, అది 11లక్షల కోట్ల నుంచి 11.50 లక్షల కోట్లకు చేరుకోవచ్చు. వసూళ్ళ విషయానికి వస్తే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్ళ కొరత 4 నుంచి 4.50 లక్షల కోట్ల వరకు ఉండవచ్చు. ఊహించినట్లుగానే పన్నుల వసూళ్ళలో సగటున కనీసం 12.5 శాతం మేర మహమ్మారి ఒత్తిడి కారణంగా ప్రతికూల ప్రభావం చూపుతుందనేది వాస్తవం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2020-21లో మొత్తం పరోక్ష పన్నుల అంచనా 10.96 లక్షల కోట్లుగా ఉంది. అందులో నికర జీఎస్టీ నుంచి 6.90 లక్షల కోట్లు అని అంచనా. ఇప్పటికే, అంతకుముందు సంవత్సరంతో పోల్చినప్పుడు మొదటి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్ళు 1.30 లక్షల కోట్ల వరకు తక్కువగా ఉన్నాయి, అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జూలై, ఆగస్టులలో కూడా ఆ వసూళ్ళు అంచనాలకన్న 26వేల కోట్లు తగ్గిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ వసూళ్లలో వృద్ధి ప్రతికూలంగా నమోదు కావడం సహజమే.

అందువల్ల 2020-21లో జీఎస్‌టీ వసూళ్ళు 1.75 లక్షల కోట్ల వరకు తక్కువగా నమోదు కావచ్చు. ప్రత్యక్ష పన్నులలో కార్పొరేట్, ఆదాయపు పన్ను వసూళ్ళ అంచనా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 12.80 లక్షల కోట్ల రూపాయలు కాగా, 2021 మార్చి 31నాటికి 3 నుంచి 3.50 లక్షల కోట్ల మేరకు నికర వసూళ్ళలో కొరత ఉండవచ్చు అనిపిస్తుంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కరెంట్ అకౌంట్ బ్యాలెన్స్ సానుకూలంగా ఉంది. దానికి కారణం కొవిడ్-19 ప్రభావం వల్ల దిగుమతులు తక్కువ కావడమే. ఎగుమతుల పరిమాణమూ విలువల పరంగా చాల తక్కువగా ఉండడమే. లాక్‌డౌన్ అనంతరం సవరించిన అంచనా గణాంకాలు తక్కువగా కనపడడం, ఆదాయ వ్యయాలు భారీగా తగ్గడం గమనించవచ్చు. ఈ మార్పుల వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5 శాతం వృద్ధిని అంచనా వేసినప్పటికీ ప్రతికూల (-7.5 శాతం) వృద్ధిరేటే సిద్ధించింది. ఇది కాకుండా, ప్రస్తుత పరిస్థితులలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ఈ సంవత్సరం 2.10 లక్షల కోట్లు సమీకరించాల్సి ఉండగా, అది ఇప్పటివరకు 13.84 వేల కోట్ల మేరకు మాత్రమే సాధ్యమయ్యింది.

కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజ్‌ని వివిధ రకాలైన అంశాలతో 20.97 లక్షల కోట్ల రూపాయలుగా ప్రకటించింది. లాక్‌డౌన్ ఇబ్బందులను ఎదుర్కోవడానికి వనరులు పరిమితం అయినప్పటికీ, వ్యూహాత్మకంగా కేంద్రప్రభుత్వం, ఆర్‌బిఐ స్వయంసమృద్ధ భారత్ కోసం పటిష్ఠ ఆర్థిక చర్యలు చేపట్టాయి.

వివిధ రంగాలు, విభాగాలకు ప్రోత్సాహకాలతో మంచి ప్రణాళికలను అమలు చేశాయి. మన దేశ జిడిపిలో దాదాపు 10 శాతానికి సమానమైన నిధులను ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవానికి నియోగించారు. ఆర్థిక నిపుణులు ప్రస్తుత సంవత్సరానికి ప్రతికూల వృద్ధిని అంచనా వేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ చేపట్టిన వివిధ చర్యల కారణంగా దానిని తగ్గించి సవరించారు. 2021-22 సాధారణ బడ్జెట్ రూపకల్పనలో ఆర్థిక శాఖ ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ ప్రకటనలపై దృష్టి పెట్టాలి. లాక్‌డౌన్, అన్‌లాక్ కాలాల అనుసంధానానికి అత్మనిర్భర్ భారత్ ప్యాకేజీ ఒక చక్కటి వారధి. కనుక ఆ ప్యాకేజీలోని అంశాల కలయికతో నూతన బడ్జెట్ ఉండాల్సిన అవసరం ఉంది. మహమ్మారి అనిశ్చితలు కొనసాగే అవకాశమున్నందున ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ రాబోయే బడ్జెట్ రూపకల్పనలో మరింత ఎక్కువ శ్రద్ధ చూపవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈ బడ్జెట్ భవిష్యత్ గ్లోబల్ ఎకానమీ, మహమ్మారి ప్రభావ అనంతరం అడ్డంకులు, పరిమితులకు సంబంధించిన సున్నితమైన అంశాలు మన ఆర్థిక వ్యవస్థకు భావి దిశానిర్దేశంలో భాగం అవుతాయి.

ఇప్పటికే కేంద్రప్రభుత్వం కొన్ని దేశాలలో ఆర్థిక మందగమనం, మాంద్యం ఉన్న సమయంలో ఎఫ్‌డిఐలు, బ్యాంకింగ్, ఎన్‌బిఎఫ్‌సిలు మొదలైన వాటిలో నిర్మాణాత్మక సంస్కరణలను ప్రారంభించింది. ఇంకా కొన్ని చర్యలు అమలులోకి రావాలి. ఇవి కాకుండా, కొత్త వ్యవసాయచట్టాల అమలుకు మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలు ఈ రాబోయే బడ్జెట్‌లో కీలకం అవుతాయి. కార్పొరేట్ పన్నుల విషయానికి వస్తే అవి ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలోని ప్రకటనల ప్రకారం కొనసాగుతాయని హామీ ఇవ్వాలి. అలాగే చిన్న, మధ్య తరహా భాగస్వామ్య సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగించడానికి వీలుగా ప్రస్తుత ఆదాయపు పన్నురేట్లను తగ్గించాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని తీరాలి. ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలో వారి కోసం ఎటువంటి ప్రకటన చేయలేదనే వాదనలు విస్మరణీయమైనవి కావు. 2021-22 ఆర్థిక సంవత్సర బడ్జెట్, ప్రధాని మోదీ సంకల్పించిన ప్రతిష్ఠాత్మక 5 ట్రిలియన్ ఎకానమీని సుసాధ్యం చేసేందుకు విశేషంగా దోహదం చేయగలదని ఆశిస్తున్నాను.

## బిజెపి నేతలు మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

:-డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్



**నరసరావుపేట, ప్రజాపాలన :** భారతదేశ వ్యాప్తంగా బిజెపి నేతలు వివిధ మతాల వారిని కించపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదని అలా మాట్లాడే వారికి దమ్ము,ధైర్యం ఉంటే క్రైస్తవులు,ముస్లింలు ఓట్లు లేకుండా ఎన్నికలలో గెలవాలని మతాలను రెచ్చగొట్టే వారిని తక్షణమే శిక్షించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు.బుధవారం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ కాలనీలో జరిగిన విలేకర్ల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ బిజెపి నేతలు కావాలనే ముస్లింలను క్రైస్తవులను కించపరిచే విధమైన వ్యాఖ్యలు చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని క్రైస్తవులు,ముస్లింలు ప్రార్ధనలు చేసే సమయంలో దేశంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేవిధంగా ఆశీర్వదించాలని ప్రార్ధనలు చేస్తారని అటువంటి వారిపై బిజెపి నేత బండి సంజయ్ ఒక బహిరంగ సమావేశంలో ఓటు బైబిల్ కు వేస్తారో భగవద్గీతకు వేస్తారో ఆలోచించుకోవాలని మాట్లాడటం సిగ్గుచేటని హిందువులు,ముస్లింలు, క్రైస్తవులు అన్నదమ్ముల వలె కలసి మెలసి జీవిస్తున్నారని అటువంటి వారి మధ్య అవాంతరాలు సృష్టించడం ఎంతవరకు సబబు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు క్రైస్తవుల చర్చిల ఆస్తుల వివరాలు ప్రకటించాలని మాట్లాడటం విడ్డూరమని ఓటు బ్యాంకు పెరగాలంటే ప్రజలకు కేంద్రం విడుదల చేసే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేవిధంగా చూడాలిగానీ ఇలా అన్నదమ్ముల లాగా కలసి ఉంటున్న వారి మతాల మధ్య చిచ్చుపెట్టడం సబబుకాదని బిజెపి నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ ,శ్రీనివాసరావు,ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ అనుమానంతో పది కోళ్లు హతం

## పరీక్షల కోసం ల్యాబ్ కు పంపుతాం పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు

**కారంపూడి, ప్రజాపాలన :** బర్డ్ఫ్లూ అనుమానంతో మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని పాల కేంద్రం వద్ద పది కోళ్లు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ఎలా ఒప్పిచర్ల గ్రామానికి చెందిన శెట్టి వెంకటేశ్వర్లు, కేసన పల్లి వెంకటేశ్వర్లు కు చెందిన పది కోళ్లు హుటాహుటిన మృతి చెందాయి.



దీంతో బాధితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు దీంతో రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కి బర్డ్ ఫ్లూ సోకిందని సంచలనాలు రేకెత్తించడం తో ప్రజలు కూడా పాటిస్తూనే ఉన్నారు ఒక్కసారిగా గ్రామంలో పది కోళ్లు మృతి చెందాయి అని తెలియడంతో కోళ్ల ఫారం యజమానులు ఉలిక్కిపడ్డారు. రెవెన్యూ అధికారులు పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. కోళ్ల మృతి చెందడం తో బాధితులను అడిగి వివరాలు సేకరించారు. కోళ్లను పరీక్షల నిమి త్తం పశు వైద్యశాలకు తరలించారు.

**ఆర్గానిక్ లోపం కారణంగానే కోళ్లు మృతి చెందాయి: పశు వైద్యాధికారి వెంకటేశ్వర్లు**

కోళ్లకు ఆర్గానిక్ కారణంగా మృతి చెంది ఉంటాయని వైద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక పశు వైద్యశాలలో కోళ్లకు శివ పంచనా మా నిర్వహించారు. బర్డ్ ఫ్లూ వ్యాధి కాదని అజీర్తి కారణంగా మృతి చెంది ఉంటాయని తెలుస్తుందని ఏది ఏమైనప్పటికీ నరసరావుపేట వైద్యశాలకు పంపించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. పశువైద్యాధికారి వెంట విఆర్వో బండ్ల రామారావు ఉన్నారు.

## రైతు కట్టా లక్ష్మీనారాయణ కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేస్తారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి

*మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య*



**నందిగామ, జనవరి 20 ప్రజాపాలన :** నందిగామ మార్చురీలో రైతు లక్ష్మి నారాయణ మృత దేహాన్ని తెదేపా నాయకులతో కలిసి మాజీ శాసన సభ్యురాలు తంగిరాలసౌమ్య పరిశీలించారు. ఈవిషయంమీద సౌమ్య మాట్లాడుతూచందర్లపాడు పత్తి రైతు లక్ష్మి నా రాయణ ఆత్మహత్య కు కారకులెవరో సమాధానం చె ప్పాలన్నారునందిగామ మార్కెట్ యార్డులో ఉంచిన పత్తి కోనుగోలు చేయకుండా ఉండటం వలన ఈ రోజు ఒక రైతు నిండు ప్రాణం గాలి లో కలిసిపోయిం ది.అధికారంలోకి రాగానే కులం చూడం,మతం చూడం, పార్టీలు చూడం అన్నారు కానీ ఈ రోజు చనిపోయిన లక్ష్మినారాయణ తాను వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అభిమానినని అన్ని వివరాలతో వైయస్ జగన్‌కు లెటర్ రాసినట్లు సూసైడ్ నోట్‌లో స్పష్టంగా కనపడుతుందినిన్న నందిగామ మార్కెట్ యార్డు లో నే ఆత్మహత్య ప్రయత్నం చేసిన లక్ష్మి నారాయణ 25 నిద్ర ట్యాబ్లెట్లు మింగిన మరణించక పోవడం తో నిన్న పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యరైతులు ఆరుగా లం కష్టపడి పండించిన పంట ప్రకృతి కన్నుఎర్ర చేస్తే దానికి రైతు దా తప్పు లక్ష్మి నారాయణ గత సంవ త్సరపు పత్తిని ఇప్పటి వరకు ఎందుకు కొనుగోలు చేయలేదు మార్కెట్ యార్డు సిబ్బందాప్రత్తి కోను గోలు చేసే బయ్యరా సమాధానం చెప్పేదెవరన్నారఇక్కడ జరుగుతున్న అవినీతి, వీళ్ల పోకడలను రాష్ట్ర ముఖ్య మంత్రి కే లెటర్ లు రాశా రంటే లక్ష్మినారాయణ ఎన్ని ఇబ్బందులు పడ్డారో పత్తి పంట తీసే సమయానికి కూలీల కరువు, కూలీలు దొరికిన సమయం లో పండిన పత్తి నేలపాలు ఇన్ని ఇబ్బందుల మధ్య యార్డుకు చేరిన పత్తి దళారుల పాలు తప్ప రైతు బాగుప డిందేది? రాష్ట్ర ప్రభుత్వం రైతు లక్ష్మినారాయణ ఆత్మహత్యపై స్పం దించాలి. వారి కుటుంబ సభ్యులకు తగిన నష్ట పరిహారం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవా లని ఆమె డిమాండ్ చేసారు.

## టిడ్కో ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ



**పొన్నూరు, ప్రజాపాలన :** స్థానిక నిడుబ్రోలు లో ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇండ్ల లబ్దిదారులకు బుధవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ధ్యేయంగా పెట్టుకుందన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను పూర్తిగా నెరవేర్చడంతో పాటు అభివృద్ధి, సంక్షేమం లలో దేశంలో మరొకరు సాటిలేరని నిరూపించారన్నారు. అలాగే పొన్నూరు మండలంలోని నండూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సచివాలయాల ద్వారా అతిత్వరగా నేరుగా సమస్యల పరిష్కారం జరుగుతోందని, పారదర్శకతకు ఇవి నిలువెత్తు సాక్ష్యాలు గా నిలిచాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలు లో మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీపతి,మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు వడ్రాణం ప్రసాదరావు, మాజీ జడ్పిటిసి కోటా శ్రీనివాసరావు, బోయిన శివ నాగరాజు, వల్లూరు శ్రీనివాస శర్మ,దక్కుమల్ల రవి,ఆదిశేషు,మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. రూత్ రాణి పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

**ఈమని అప్పారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం**



**బాపట్ల, ప్రజాపాలన :** నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ జనవరి 22వతేదీన గుంటూరు నగరంలో జరిగే ట్రాక్టర్లు, వాహనాల ర్యాలీ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల సమన్వయ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ లకు అప్పగించేందుకు నల్ల చట్టాలను తెచ్చిందని దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, వ్యవసాయ కార్మికుల కు పని కోల్పోతారని , ఆహార భద్రతకు ముప్పు వాట్టిల్లుతుందని తెలిపారు. అలాగే వ్యవసాయ రంగంలోఉచిత విద్యుత్ తీసివేయటం కోసం విద్యుత్ మీటర్లు బిగించి నగదు బదిలీ పథకం ప్రవేశ పెట్టి విద్యుత్ బిల్లు2020తీసుకుని వచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్లచట్టాలు రద్దు చేసేవరకు పోరాటం కొనసాగతుందని అన్నారు. ఈనెల22 వ తేదీన గుంటూరు లో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీ లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ యం.ఏ.చిష్టీ,సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు బోగిరెడ్డి ,లక్ష్మణ్ ,నాయకులు వై.బాస్కరరావు ,కె.నాగేశ్వరరావు, జి.పూర్ణచంద్రరావు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుడు సైనికుని వలె పోరాడాలి : డాక్టర్ జార్జి ముల్లర్



**కంచికచర్ల, జనవరి20 ప్రజాపాలన :** కంచికచర్లలోని వ సంతకాలనీలో కల కృపా ప్రార్ధనా మందిరంనందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కంచికచర్ల మండల సర్వస భ్య సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు సూర్య ప్రకా ష్ అధ్యక్షతన జరిగినది.రాష్ట్ర అధ్యక్షులు బొక్కా జార్జి ముల్లర్ ఎన్సిసి విధివిధానాలు తెలియజేస్తూ బై బిల్ లో పొందుపరిచినట్లుగా ప్రతి క్రైస్తవుడు మంచి సైనికుడు వలెపోరాడాలని, చివరి క్షణము వరకు క్రై స్తవులందరూ డినామినేషన్ బేదం లేకుండా కలిసికట్టుగా ఏకతాటిపై నిలబడాలని పిలుపు నిచ్చారు .కో స్టల్ రీజన్ కోఆర్డినేటర్ పాల్ శంకర రెడ్డి,కృష్ణా జిల్లా అధ్యక్షులు హనోకు,జిల్లా ప్రధాన కార్యదర్శి హిజ్కీ య రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కోటా రాంబాబు, నె హేమ్య, కంచికచర్ల మండల అధ్యక్షులు భాగ్యరావు, కార్యదర్శి విల్సన్, కోశాధికారి కృపారావు, దేవ సహాయం, షాలేమ్, మాడుగుల రాజేష్, ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

## వేటపాలెంలో కరోన వ్యాక్సినేషన్ ప్రారంభం



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక బండ్ల అదెమ్మ మెమోరియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం కరోన వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ప్రభాకర్ రావు మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నేడు వేశామన్నారు. తొలి టీకాను అంగన్వాడీ కార్యకర్తలకు వేశారు. కరోనా వ్యాక్సిన్ మండలానికి రావడం వల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. కరోన వ్యాక్సిన్ వేయడానికి ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందని వాటి ప్రకారమే అర్హులైన వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంఆర్ఓ కె ఎల్ మహేశ్వరరావు, సిడిపివో ఉమా, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## 32 జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు




**నందిగామ, జనవరి 20 ప్రజాపాలన :** 32 జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు డి ఎస్ పి నాగేశ్వరరెడ్డి ఆధ్వ ర్యంలోలో సిఐ కనకారావు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది మహిళా పోలీసులు నందిగామ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ వరకు వరకు విద్యార్థులతో క లిసి భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ కనకారావు మాట్లాడుతూ యాక్సిడెంట్ అంటే కారు బైక్ గుద్దుకొని రోడ్డు మీద పడటం కాదు ఒక కుటుం బం రోడ్డు మీద పడుతుందని కారు కాని బైక్ నడిపే టప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలనితల్లి దం డ్రులు కూడా పిల్లలకు బైక్ కొని ఇచ్చేటప్పుడు వారు మేజర్ అయ్యాక ఇవ్వండి వారికి పూర్తిగా డ్రై వింగ్ వచ్చాక లైసెన్స్ ఇప్పించి బైక్ కొనుగోలు చేసి ఇ వ్వండన్నారు.డ్రైవింగ్ చేస్తున్న వారు తప్పనిసరిగా లైసెన్స్ హెల్మెట్ ఉంటేనే రోడ్డు మీదికి వచ్చి బైక్ నడ పండి మీ ప్రాణాలను రక్షణ కల్పించు కోండి అని ఆ యన అన్నారు.

## వినియోగదారులకు జాగరూకత అవసరం - పెట్రోలు డీజిల్ పంపుల సిబ్బందిపై దాడులు అర్ధరహితం

- డా యం . సురేష్ బాబు, అధ్యక్షులు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్
- డా . యం. విరుపాక్షి రెడ్డి , గ్రేటర్ రాయలసీమ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
- ఇథనాలు బ్లెండింగ్ ఐదు శాతానికి తగ్గించండి : పెట్రోల్ పంపు యజమానుల సంఘం డిమాండ్

దేశంలో కాలుష్య నియంత్రణ లో భాగంగా పెట్రోలు లో ఇథనాలు కలపడానికి శ్రీకారం చుట్టారు. CH3CH2OH (ఇథనాల్) శాస్త్రీయ నామం. ఇందులో 35 శాతం ఆక్సిజన్ ఉంటుంది. ఇథనాలు అనిహైడ్రాస్ స్వభావము కలిగిఉంటుంది. ఇథనాల్ సరిగా బ్లెండ్ చేయకపోవడం తో పెట్రోల్ పంపు యజమానులు ఇబ్బంది పడుతున్నారు. పెట్రోలు డీజిల్ లలో నీరు కలవదు. త్రాగే నీటిలో ఎవరూ చేతులు అద్దరు అనే విషయాన్ని వినియోగదారులు గ్రహించాలి. ఏ పంపు యజమాని లాభము కోసం మూర?పు పని చేయరు. లక్షలలో పెట్టుబడి పెట్టి వ్యాపారాన్ని శాశ్వితంగా మూసుకోవాలని ఎవరు అనుకోరు. వినియోగదారులు ఆగ్రహావేశాలకు లోను కాకుండా సమస్య పై అవగాహన పెంచుకుంటే మంచిది. ప్రభుత్వం మరియు పెట్రోలు పంపు యజమానులు, మెకానిక్ లు, వినియోగదారులు, తూనికలు కొలతల శాఖ, రెవెన్యూ సిబ్బంది అవేర్నెస్ క్యాంపులు నిర్వహించి వినియోగదారుల సమస్యలు సందేహాల నివృత్తి చేయాలి. దేశంలో 2018 వరకు ఇథనాలు బ్లెండింగ్ ఐదు శాతం పెట్రోలు లో కలిపే వారు, 2018 నుండి ఇథనాలు బ్లెండింగ్ పది శాతం కి చేరింది. వినియోగదారులు వాటర్ సర్వీసింగ్ ఇచ్చినప్పుడు నీటి బిందువులు ఒకటో రెండో ప్లగ్ దగ్గర లేక పెట్రోల్ పైపు దగ్గర, ఇంజిన్ లేక పెట్రోల్ ట్యాన్కు ఉన్న నీటి బిందువులు ఇథనాలతో సమ్మేళనం జరిగి నీరుగా మారే ప్రమాదం ఉంది. చాల చోట్ల వినియోగదారులు పెట్రోలు పంపు యజమానులపై , సిబ్బంది పై దాడులు జరిగిన సంఘటనలు ప్రతి నిత్యం జరుగుతుంటుంది. ఇప్పుడు ఉన్న ఆయిల్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలు భారత్, ఇండియన్



మరియు హిందుస్థాన్ కంపెనీలు వినియోగదారులకు అవేర్ నెస్ ప్రోగ్రాంలు జరిపి ప్రజలను చైతన్యపరచాలి. ఇందులో స్థానిక నాయకులను, తూనికలు కొలతల శాఖ, రెవెన్యూ సిబ్బంది మరియు వినియోగదారులను సమన్వయపరచి ప్రతి నగరంలో , మండలాలలో అవగాహనా కార్యక్రమాల ద్వారా చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుంది. ఆలా చేయలేని పక్షంలో ఇథనాలు బ్లెండింగ్ ఐదు శాతానికి కుదించాల్సిందిగా పెట్రోల్ పంపు యజమానులు కోరుతున్నారు. ఇథనాలు ఖరీదు యాభై రూపాయాలు మాత్రమే, అంతే కాక తూనికలు కొలతల కార్యశాలను స్థానికంగా ఏర్పాటు చేసుకొని పర్యవేక్షిస్తే మంచిది. తూనికలు కొలతలు సరియైన పద్దతిలో చేపట్టక, తీసుకున్న శాంపిల్ హైదరాబాదు కు పంపి నెలలు గడుస్తున్నా రిపోర్టులు రాక చాల మంది బ్యాంకులు మూసివేసిన సంఘటనలు రాష్ట్రమంతా కోకొల్లలు . పెట్రోల్ పంపుల్లో నీరు కలపరు, పెట్రోల్ ట్యాన్కులో కానీ గన్ లో కాని నీరు చేరదు. ఏదైన ఇంజినుకు సంబంధించిన సమస్య ఉత్పన్నమైనప్పుడు హేతుబద్దంగా ఆలోచిస్తే వినియోగదారులకు మంచిది. అలాకాకుండా అక్కడ ఉన్న సిబ్బందిని తిట్టడం కొట్టడం సమస్యకు పరిష్కారం కాదు. ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యం . సురేష్ బాబు, అలాగే అసోసియేషన్ ఆఫ్ భారత్ పెట్రోల్ డీలర్స్ అధ్యక్షులు యం . విరుపాక్షి రెడ్డి అనంతపురములో అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు.

# అన్నాడీఎంకేలో శశికళ గుబులు



**చెన్నై, జనవరి 20 (ప్రజాపాలన)** : తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్నాయి. అధికార అన్నాడీఎంకేలో గుబులు బయలుదేరింది. దీనికి ప్రధాన కారణం శశికళ జైలు నుంచి విడుదల అవుతుండటమే. ఎన్నికలకు ముందే విడుదల అవుతుండటంతో పార్టీ ఎన్నికలకు ముందే సంక్షోభంలో పడిపోతుం దన్న ఆందోళన అన్నాడీఎంకే నేతల్లో ఉంది. శశికళ జైలు నుంచి బయటకు రాగానే తమ పార్టీపై కన్నేస్తారని, తద్వారా ఇబ్బందులు ఎదురవుతాయని పళనిస్వామి, పన్నీర్ సెల్వంలు భావిస్తున్నారు. అందుకే అన్నాడీఎంకే సర్వ సభ్య సమావేశాన్ని ఇటీవల నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమిని రూపొందించే అధికారం ఆ పార్టీ పళనిస్వామి, పన్నీర్ సెల్వంలకు అప్పగించింది. ఈ హడావిడి సమావేశం నిర్వహించడానికి ప్రధాన కారణం శశికళ రాక అని చెబుతున్నారు. అందుకే కూటమిలో ఎవరు ఉండాలి? ఎన్ని సీట్లు కేటాయించాలన్న అధికారం వీరిద్దరికే అన్నాడీఎంకే కట్టబెట్టింది. దీంతో పాటు మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా పళనిస్వామిని అన్నాడీఎంకే ప్రకటించింది. కొంతకాలంగా బీజేపీ అన్నాడీఎంకేను ఇబ్బంది పెడుతోంది. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికల తర్వాతనే నిర్వహించాలని పట్టుబడుతుంది. దీంతో పాటు స్థానాల కేటాయింపులో కూడా బీజేపీపై చేయి సాధిం చాలని భావిస్తుంది. అందుకే ముందు జాగ్రత్త గా కూటమిలో నిర్ణయాలను తామే ప్రకటిస్తామని అన్నాడీఎంకే చెబుతుంది. స్థానాల కేటాయింపులో కూడా తాముచెప్పినట్లే నడుచుకోవాలని పరోక్షంగా సంకేతాలను పంపింది. శశికళ బయటకు వస్తే అన్నాడీఎంకేలోకి తీసుకురావాలని బీజేపీ భావిస్తుంది. పళనిస్వామి, పన్నీర్ సెల్వంలు ఎన్నికల్లో అన్నాడీఎంకేను ముందుకు తీసుకెళ్లలేరన్న అపనమ్మకంతోనే బీజేపీ ఈ ప్రయత్నాలు చేస్తుంది. శశికళ కూడా అన్నాడీఎంకేను తన హస్తగతం చేసుకోవాలని ప్రయత్నించవచ్చు. దానికి బీజేపీ సహకారం అందిస్తే అన్నాడీఎంకేలో సంక్షోభం తప్పదు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా పళనిస్వామి, పన్నీర్ సెల్వంలు అధికారాలను తామే తీసుకున్నారన్న చర్చ జరుగుతోంది. మొత్తం మీద శశికళ బయటకు వస్తే అన్నాడీఎంకేలో అనూహ్య మార్పులు చోటు చేసుకునే అవకాశముంది.

# వివాదాల ప్రసన్నకుమార్ రెడ్డి



**నెల్లూరు, జనవరి 20, (ప్రజాపాలన) :** నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎప్పుడూ డిఫరెంటే. ఆయన అధికారంలో ఉన్నా తన మనసులో ఏదీ దాచుకోరు. పార్టీకి నష్టం జరుగుతుందన్న విషయాన్ని కూడా ఆలోచించరు. అందుకే ఆయన కామెంట్స్ తరచూ వివాదంగా మారుతున్నాయి. ఇంతకీ ప్రసన్న కుమార్ రెడ్డి టార్గెట్ చేసింది ఎవరిని? పోలీసులనా? పోలీసులను వెనకుండి నడిపిస్తున్న సొంత పార్టీ నేతలనా? లేక మాజీ మంత్రులనా? అన్నది పార్టీ చర్చనీయాంశంగా మారింది. డీసీఎంఎస్ ఛైర్మన్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరిగితే దానికి బాధ్యులుగా టీడీపీ నేతలు అని వైసీపీ నేతలు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని వత్తిడి తెచ్చారు. ఈ సమయంలో ఎస్పీ నుంచి కేసు నమోదు చేయవద్దని ఆదేశాలు రావడంతో కేసు నమోదు చేయలేదు. ఇదే ప్రసన్నకుమార్ రెడ్డి ఆగ్రహానికి కారణమని తెలుస్తోంది. జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫోన్ చేయడంతోనే ఆయన కేసు నమోదు చేయవద్దని చెప్పారని ప్రచారం జరుగుతోంది. ఎస్పీపై ప్రసన్న కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎంతకాలం ఉంటావో చూస్తానంటూ బెదిరింపులకు దిగారు. నిజానికి కొద్ది నెలలుగా ప్రసన్న కుమార్ రెడ్డి పోలీసు బాస్ లపై ఫైర్ అవ్వడం ఇది తొలిసారి కాదు. గతంలో పోలీసు స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. నిన్న కోవూరు నియోజకవర్గం పరిధిలో ప్రసన్న కుమార్ రెడ్డి పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అయితే ఈ సందర్భంగా సోషల్ డిస్టెన్స్ ను పాటించలేదని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పోలీసులు కూడా పట్టించుకోలేదని వార్తలు రావడంతో ఉన్నతాధికారులు ఎమ్మెల్యేతో పాటు పోలీసులకు కూడా నోటీసులు జారీ చేశారు. దీనికి అభ్యంతరం చెబుతూ తాను మంచి పనిచేస్తున్నా నోటీసులు ఏంటని ప్రసన్నకుమార్ రెడ్డి పోలీసులకు మద్దతుగా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఆ తర్వాత మరో సంఘటన జరిగింది. లాక్ డౌన్ నిబంధనలను ఉల్లంఘించారని అధికారులపై కేసులు నమోదు చేయడంపై ప్రసన్న కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గంలో కొందరు అధికారులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బీహార్ నుంచి వచ్చిన ఎస్పీ ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కలెక్టర్ ఇందులో జోక్యం చేసుకోవాలని కోరారు. దమ్ముంటే తనపై కేసు నమోదు చేయాలని ప్రసన్న కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. అధికారులపై అక్రమంగా కేసులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మొత్తానికి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి టార్గెట్ ఎస్పీ అనే అర్థమవుతుంది. వీరిద్దరి మధ్య గ్యాప్ ను పూడ్చేందుకు జిల్లాలో ఎవరూ ప్రయత్నించలేదన్నది వాస్తవం. అందుకే తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి.

# బీహార్‌లో మార్పులు తప్పవా


**పాట్నా, జనవరి 20 (ప్రజాపాలన) :** బీహార్ ఎన్నికలు పూర్తయినా అక్కడ రాజకీయ వాతావరణం మాత్రం నిత్యం టెన్షన్ గానే ఉంటుంది. అధికార, విపక్ష పార్టీలు ఇతర పార్టీల ఎమ్మెల్యేల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. మ్యాజిక్ ఫిగర్ కు తక్కువ స్థానాలతో బీజేపీ అధికారంలోకి రావడం, తక్కువ సీట్లతో ఆర్జేడీ అధికారాన్ని కోల్పోవడమే ఇందుకు కారణంగా చెప్పాలి. ఆర్జేడీ ఇప్పటికే జేడీయూ ఎమ్మెల్యేలు తమ వైపు చూస్తున్నారని, 17 మంది జేడీయూ ఎమ్మెల్యేలు తమ వెంట వస్తారని, ఆరు నెలల్లో అధికార మార్పిడి తప్పదని చెబుతున్నారు. అయితే దీనికి విరుగుడుగా బీజేపీ చర్యలు ప్రారంభించనట్లే కనపడుతుంది. గత ఎన్నికల్లో తక్కువ స్థానాలు రావడం, జేడీయూ ఎమ్మెల్యేలకు నితీష్ కుమార్ నాయకత్వంపై నమ్మకం పోవడమే ఇందుకు కారణం. నితీష్ కుమార్ ను వీడి ఏ క్షణంలోనైనా కొందరు ఎమ్మెల్యేలు ఆర్జేడీ వైపు వెళ్లవచ్చన్న ఇంటలిజెన్స్ నివేదికతో బీజేపీ అప్రమత్తమయినట్లు తెలుస్తోంది. అందుకే బలహీనంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వలవేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ స్థానాల్లో విజయం సాధించింది. అందువల్లే ఆర్జేడీ అధికారానికి దూరమయింది. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలోనే కాంగ్రెస్ పార్టీ వీళ్లను క్యాంప్ నకు తరలించింది. బలహీనంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీజేపీ కన్నేసింది. మొత్తం 11 మంది ఎమ్మెల్యేలకు కాషాయ కండువా కప్పడానికి రెడీ అయిందంటున్నారు. బీజేపీ నుంచి తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం శక్తికి మించిన పనేనని చెప్పాలి. 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీ వైపు చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నతే భరత్ సింగ్ చేసిన కామెంట్స్ దీనికి మరింత బలం చేకూరుస్తున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు ఒకవేళ తోక జాడించినా ముందస్తు జాగ్రత్తగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది బీజేపీ ఆలోచనగా ఉంది. ఇందులో సక్సెస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా కన్పిస్తున్నాయి.

# పశ్చిమ బెంగాల్‌లో ఘోర ప్రమాదం.. 13 మంది దుర్మరణం

**కోల్‌కతా జనవరి 20 (ప్రజాపాలన) :** పశ్చిమ బెంగాల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. బండరాళ్లలోడ్‌తో వెళ్తున్న ట్రక్కు ఓ కారుతో పాటు ఆటోపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 13 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ విషాదకరణ ఘటన జల్పాయిగుడి జిల్లా ధుప్‌గుడి వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగింది. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందగా.. మరికొందరు గాయపడ్డారని స్థానిక ఎమ్మెల్యే మిథాలీ రాయ్ తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను జల్పాయిగుడిలోని హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఓవర్‌లోడ్, పొగమంచు కారణంగా ట్రక్కు అదుపుతప్పి పక్కనే వెళ్తున్న వాహనాలపై బోల్తాపడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

# బెంగాల్ బీజేపీ సీఎం అభ్యర్థిగా స్వామి కృపాకరానంద

**కోల్‌కత్తా, జనవరి 20 (ప్రజా పాలన)** : బిహార్ ఎన్నికల్లో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన భార తీయ జనతా పార్టీ మంచి ఊపు మీదుంది. ఈ జోష్ తో పొరుగన ఉన్న పశ్చిమ బెంగాల్ లో సత్తా చాటాలని ఉవ్విళూరుతోంది. 2021 ఏప్రిల్, మే నెలల్లో బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ అయిదింటిల్లో ముఖ్యంగా బెంగాల్ పై పార్టీ గురి పెట్టింది. పదేళ్ల నుంచి చక్రం తిప్పుతున్న మమతను పదవి నుంచి దించడానికి ఇదే సరైన సమయమని పార్టీ బలంగా భావిస్తోంది. ఇప్పుడు తప్పితే మున్ముందు సాధ్యం కాదన్న ఆలోచనలో ఉంది. అందువల్ల తన శక్తియుక్తులను పూర్తిగా బెంగాల్ పైనే నిలుపుతోంది. ఇందులో భాగంగానే పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోంమంత్రి అమిత్ షా ఇటీవల ఈ తూర్పు రాష్ట్రాన్ని చుట్టి వచ్చి పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరిని ఫోకస్ చేయాలనే విషయమై కసరత్తు చేస్తోంది. తొలుత క్రికెటర్ సౌరభ్ గంగూలీ పేరును పరిశీలించింది. అనుభవ లేమి ఆయనకు పెద్ద అడ్డంకిగాఉండటంతో ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. తరవాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ పేరును ప్రతిపాదనలోకి తీసుకుంది. ఆయన పాతతరం మనిషి కావడంతో పక్కకు పెట్టింది. ఇంతకు ముందు టీఎంసీ నుంచి భాజపాలోకి వచ్చిన ముకుల్ రాయ్ పేరును పరిగణనలోకి తీసుకుంది. ఆయన బలమైన నేత. ప్రస్తుతం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



రాయ్ ఆర్థికంగా నూ స్థితిమంతుడు. అయితే ఆయ నపై బ్యాంకు కుంభకోణాల కేసు లుండటంతో రాయ్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో అనేక ప్రత్యామ్నాయాలను పరిశీ లించిన హైకమాండ్ చివరికి స్వామి కృపాకరానంద పేరు పట్ల సానుకూలంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఆయన అసలు పేరు డెబాతోష్ చక్రవర్తి. బెంగాల్ లోని వేలూరు మఠం ఆరోగ్యవిభాగం అధిపతిగా పని చేస్తున్నారు. చిన్నతనం నుంచే చదువుల్లో దిట్ట. మంచి మార్కులు తెచ్చుకున్నారు. ప్రతిష్టాత్మకమైన దిల్లీ ఎయిమ్స్ లో పనిచేశారు. అమెరికాలో గుండెవ్యాధుల పై అనేక పరిశోధనలు చేశారు. సంగీతంలో మంచి పట్టుంది. మంచిగాయకుడు కూడా. స్వామి పట్ల భాజపాకు పునాది అయిన ఆర్ఎస్ఎస్ లో సానుకూ లత ఉంది. ఆధ్యాత్మిక రంగంలో ఉన్న మేధావులు, యువకులను గుర్తించడం, వారు పార్టీకి పనికి వచ్చేటట్లయితే ప్రోత్సహించడం, శిక్షణ ఇవ్వడం వంటి పనులను ఆర్ఎస్ఎస్ గుట్టు చప్పుడు కాకుండా చక్కబెడుతుంది. అనూహ్యంగా ఆఖరి నిమిషంలో పేరు బయట పెడుతుంది. మఠం వర్గాలు విషయాన్ని ఖండిస్తున్నప్పటికీ, రాజకీ య విశ్లేషకులు మాత్రం తోసిపు చ్చడం లేదు. గతంలోనూ ఆర్ ఎస్ ఎస్ ఇలానే చేసింది. కీలకమైన యూపీ ముఖ్యమంత్రిగా చివరి నిమిషంలో యోగి ఆదిత్యనాథ్ పేరును తెరపైకి తీసుకువచ్చిన విషయాన్ని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అప్పటికి ఆయన కనీసం ఎమ్మెల్యే కాదు. గోరఖ్ పూర్ పార్లమెంటు సభ్యుడు. గోరఖ్ పూర్ మఠాధిపతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కసారి అనూహ్యంగా సీఎం అ య్యారు. ఫైర్ బ్రాండ్ గా పేరుగాం చిన ఉమాభారతి కూడా బ్రహ్మచా రిణే. గతంలో కేంద్రమంత్రిగా పని చేసిన ఆమె అనూహ్యంగా కీలక మైన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వెళ్లారు. అనేకమంది సన్యాసులకు పార్టీ అధికారంలోకి వచ్చాక వివిధ పదవులను అప్పగించింది. ఈ నేపథ్యంలో బెంగాల్ తెరపై స్వామి కృపాకరానంద పేరు తెరపైకి రావడాన్ని తేలిగ్గా తోసిపుచ్చలేమన్నది.

# మండలిలో పెరగనున్న వైసీపీ బలం



**విజయవాడ, జనవరి 20 (ప్రజాపాలన) :** వైఎస్సార్‌సీపీ ఖాతాలో మరో ఎమ్మెల్సీ చేరింది. శాసనమండలి సభ్యురాలిగా పోతుల సునీత ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి మాత్రమే ఒక్క నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. సోమవారం ఆమె దాఖలు చేసిన నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారు. ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనికి సంబంధించి 21న అధికారికంగా ప్రకటన రానుంది. పోతుల సునీత శాసన మండలి సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేసి, లేఖను ఛైర్మన్‌కు పంపించారు. టీడీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానన్నారు. తన ఈ రాజీనామా లేఖను ఆమోదించాలని కోరారు.. మండలి ఛైర్మన్ షరీఫ్ ఆమోదించారు. పోతుల సునీత గతంలో టీడీపీలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా చీరాల నుంచి టీడీపీ తరపున పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత అక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆమంచి కృష్ణమోహన్ టీడీపీలోకి వచ్చారు.. దీంతో అక్కడ విభేదాలు భగ్గుమన్నాయి. ఆ వెంటనే చంద్రబాబు సునీతకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. 2019 ఎన్నికలకు ముందు ఆమంచి వైఎస్సార్‌సీపీలో చేరగా.. ఆమె మాత్రం టీడీపీలో కొనసా గారు. కానీ కొద్దిరోజుల తర్వాత అనూహ్యంగా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చారు. దీంతో టీడీపీ అనర్హత వేటు వేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేయగా.. విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే సునీత తన పదవికి రాజీనామా చేశారు.. జగన్ ఆమెకు మళ్లీ అవకాశం ఇచ్చారు.

# కరోనా నుంచి కోలుకున్న భారత్

**న్యూఢిల్లీ, జనవరి 20 (ప్రజాపాలన)** : భారతదేశం తొందరగా బయటపడే సూచనలు కనిపిస్తున్నాయి. గడచిన మూడు నెలల కాలంలోనే 75 శాతం ఆర్థిక వ్యవస్థ రికవరీ అయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంటే సాధారణ ఆదాయ, వ్యయాలు, ఉత్పత్తి, అమ్మకాల్లో మరో 25శాతం మాత్రమే మాంద్యం ఉందన్నమాట. ఏప్రిల్ నాటికి అది కూడా భర్తీ అయిపోతుంది. అప్పటికి ప్రజలకు సంబంధించి కార్యకలాపాలు, దైనందిన ఆదాయం వచ్చేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇదంతా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల గొప్పతనం కాదు. భారత ప్రజల్లో ఉండే సహజమైన క్రైసిస్ మేనేజ్ మెంట్ లక్షణాలే కారణం. కానీ ప్రభుత్వ గణాంకాలు, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారంభారత్ 2020 మార్చి నాటి స్థితికి రావాలంటే మరో ఏడాదిన్నర పడుతుంది. అందులోనూ 8 శాతం వృద్ధిరేటు సాధించాలి. ఈ ఆర్థిక కొలమానాలు పక్కన పెడితే ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకుంటోందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కరోనా వంటి విపత్తులో ప్రపంచంలోని వివిధ దేశాల ప్రభుత్వాలు గొప్పగా స్పందించాయి. వాటి తీరుకు, భారత ప్రభుత్వం తన ప్రజలకు అందించిన సాయానికి హస్తిమశకాంతరం అంటూ పెదవి విరుస్తున్నారు ఆర్థిక వేత్తలు. పైపెచ్చు దీనిని ఒక అవకాశంగా మలచుకుంటూ ప్రభుత్వాలు ప్రజల జేబులు గుల్ల చేస్తున్నాయనే విమర్శలకు బలం చేకూరుతోంది. కరోనా అనంతరం దేశం ఏమైపోతుందోననే ఆందోళనలు నిన్నామొన్నటివరకూ కొనసాగాయి. దేశంలో 80శాతం ప్రజలు అసంఘటిత రంగంపైనే ఆధారపడి ఉండటంతో, స్థిరమైన ఆదాయ,జీవన పరిస్థితులు లేకపోవడంతో భారత్ కష్టాలకు ఇప్పుడప్పుడే అడ్డుకట్ట పడదనుకున్నారు. కానీ నేడు ఆ అసంఘటిత రంగమే దేశాన్ని గట్టెక్కిస్తోంది. సంఘటిత రంగాలైన ప్రభుత్వ, కార్పొరేట్ ఉద్యోగుల వ్యయం కరోనా కంటే ఇప్పుడు తగ్గిందని సర్వేలు చెబుతున్నాయి. కానీ వారందరికీ కరోనా సమయంలో మామూలుగానే జీతాలు, భత్యాలు లభించాయి. పైపెచ్చు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే సౌలభ్యం లభించింది. కానీ ముందు జాగ్రత్తతో ఆయా వర్గాలు పెద్దగా ఖర్చు చేయడం లేదని ఆర్థిక వేత్తలు, బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. కరోనా టైమ్‌లో అసలు ఆదాయం లేకుండా పోయింది అసంఘటిత వర్గాలకే. వ్యాపారులు, దినసరి కూలీలు, రోడ్డు మీద చిన్నాచితక పనులు చేసుకునే వెండర్లు అంతా తమ ఆదాయాన్ని కోల్పోయారు. తాజాగా వారంతా తమతమ పనుల్లో నిమగ్నం కావడంతో ఆదాయం లభిస్తోంది. వచ్చిన ఆదాయంలో తొంభై శాతం మళ్లీ తమ అవసరాల కోసం ఖర్చు పెడుతున్నట్లు లెక్కలు వెల్లడిస్తున్నాయి. దాంతో ఎకానమీ ఒక్కసారిగా పుంజుకుంటోంది. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం తమకు లభించే వేతనాల్లో సగటున 54 శాతమే ఖర్చు పెడుతున్నారు. మిగిలిన మొత్తం పొదుపు పద్దులోకి జారిపోతోంది. దీనిని బట్టి చూస్తే రోజువారీ బతుకు దెరువు వెదుక్కునే అసంఘటిత రంగం కారణంగానే భారత్ సగర్వంగా తలెత్తుకోగలుగుతోంది. సంక్షేమం చూడాల్సిన సర్కారులు దోపిడీ పద్ధతులను అనుసరించడం ప్రజాస్వామ్యంలో చెడు లక్షణం. దురుపయోగమవుతున్న సంక్షేమ పథకాలకు కోత పెట్టలేని బలహీన స్థితికి ప్రభుత్వాలు చేరుకున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కుటుంబాల సంఖ్యను మించి రేషన్ కార్డులు ఉన్నాయి. కిలో రూపాయికే బియ్యం అందిస్తున్నారు. ఇతర రేషన్ సరుకులూ తక్కువ ధరకే ఇచ్చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇవన్నీ వేల కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పథకాలు. ఒక ప్రయివేటు సంస్థ వేసిన అంచనా ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ప్రజలకు మాత్రమే ప్రభుత్వం అందించే రేషన్ సదుపాయం అవసరముంది. కానీ జనాభాను మించి సంక్షేమం ఇచ్చేస్తున్నారు. దాదాపు ప్రతి కుటుంబాన్ని ఏదో ఒక ప్రభుత్వ స్కీమ్ పరిధిలోకి తెచ్చేశారు. దీని కారణంగా అభివృద్ధి, మౌలిక వసతులపై పెట్టాల్సిన పెట్టుబడి వ్యయం పూర్తిగా మందగించింది. దుర్వ్యయం కారణంగా విపత్కర పరిస్థితుల్లో ఎకానమీని గట్టెక్కించేందుకు ప్రభుత్వం తంటాలు పడాల్సి వస్తోంది. సంక్షోభ సమయాల్లో ప్రభుత్వం చేతులు ఎత్తేయాల్సిన దుస్థితికి ప్రధాన కారణం మామూలు రోజుల్లో సాగించే దుబారా ఖర్చులే. పైపెచ్చు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అదనపు ఆదాయం కోసం సుంకాల రూపంలో లక్షల కోట్లు ప్రజల నుంచి వసూలు చేసే యత్నాలకు దిగింది. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు ప్రభుత్వాలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రుణాలకు బ్యాంకులను టైఅప్ చేయడం వంటి పరిమిత చర్యలు మినహా కరోనా వంటి సంక్షోభ సమయంలో ప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. ముఖ్యంగా ప్రపంచంలోని దేశాల ప్రభుత్వాలు తమ ఖర్చును విపరీతంగా పెంచుతూ ప్రజలను ఆదుకుంటున్నాయి. భారత్‌లో మాత్రం 22 శాతం మేరకు ప్రభుత్వ వ్యయం కుదించుకుపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 1930 లలో ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభంలో కీన్స్ ఆర్థిక సిద్ధాంతం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాలు ప్రజలకు ఏదో రూపంలో పని కల్పిస్తూ వారి చేతిలో డబ్బులు ఉండేలా చూడాలనేది ఆ సిద్ధాంత సారాంశం. గోతులు తవ్వి మళ్లీ వాటిని పూడ్చటం అర్థరహితంగా కనిపిస్తుంది. కానీ ఆయా పనుల వల్ల ప్రజల చేతికి డబ్బులు వస్తే అదే చాలు. మళ్లీ ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని కీ?న్స్ థియరీ చెబుతుంది.

భారత దేశంలో భారీ ప్రాజెక్టులు, మౌలికవసతుల లేమి వెన్నాడుతోంది. ప్రభుత్వం రకరకాల రూపంలో మౌలిక వసతుల కల్పనకు పూనుకుంటే సహజంగానే ప్రజలందరికీ పనులు దొరుకుతాయి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఇవ్వగలం . కానీ పనులకు పరిధులు, పరిమితులు లేవు కదా. అందువల్ల ప్రభుత్వ వ్యయాన్ని పెంచితే పరిస్థితు లు మరింతగా మెరుగుపడతాయి.

# లక్షద్వీప్‌లో తొలిసారి కరోనా పాజిటివ్ కేసులు నమోదు

**న్యూఢిల్లీ జనవరి 20 (ప్రజాపాలన) :** కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో తొలిసారి కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఆదివారం వరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. సోమవారం నాడు కరోనా లక్షణాలతో బాధ పడుతున్న ఓ వ్యక్తికి పరీక్షలు నిర్వహించగా, పాజిటివ్ నిర్ధారణ అయినట్లు తేలింది. దీంతో కేంద్రం అప్రమత్తమై ప్రత్యేక బృందాన్ని లక్షద్వీప్‌కు పంపింది. అయితే కొచ్చి నుంచి జనవరి 4వ తేదీన ఓ ప్రయాణికుడు నౌకలో లక్షద్వీప్ వెళ్లాడు. అతనిలో కరోనా లక్షణాలు కనిపించడంతో కొవిడ్ టెస్టులు నిర్వహించారు. ఆ ప్రయాణికుడికి కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో అతనితో సన్నిహితంగా ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. 31 మందికి కొవిడ్ టెస్టులు నిర్వహించగా, 14 మందికి పాజిటివ్ వచ్చింది. ఈ 14 మందితో కలిసి తిరిగిన మరో 56 మందిని హోం క్వారంటైన్‌లో ఉంచారు.

## కమలం కయ్యానికి దిగుతోందా

**తిరుపతి, జనవరి 20, (ప్రజాపాలన) :** బీజేపీ, జనసేన కలిసికట్టుగా ఉంటాయి.. తిరుపతి ఉప ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థే బరిలోకి దిగుతారు అని ప్రకటించినా ఆ పార్టీ నేతలే ఇప్పుడు 'నువ్వా..నేనా' అంటూ కాలు దువ్వుతున్నారు. ఎవరంతకు వారే ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. వారి తీరు చూస్తుంటే కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్న టుంది. అభ్యర్థి ఎంపిక విషయంలో మాత్రం మిత్రపక్షాల మధ్య అగ్గి రాజుకుంటోంది. తిరుపతి ఉపఎన్నికలపై బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు జనసేనాలకు కోపోద్రిక్తుల్ని చేస్తున్నాయి. ఇటీవల దగ్గుబాటి పురందేశ్వరి ఇంట్లో నిర్వహించిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మిత్రపక్షాన్ని దూరం గా పెట్టాలని నిర్ణయించింది. అదే జరిగితే మిత్రభేదం తప్పదని.. ఎవరికి వారే బరిలోకి దిగాలని జనసేన నేతలు అంటున్నారు. ఈ విషయమై గురువారం తిరుపతిలో జరిగే జనసేన కీలక సమావేశంలో ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం. తిరుపతిలో జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పోటీలో ఉంటారని బీజేపీ నేతలు పైకి చెబుతున్నా.. లోపల మాత్రం అధికారికంగా తమ పార్టీ అభ్యర్థిని ఫైనల్ చేసినట్లు?ల విశ్వసనీయ సమాచారం. తిరుపతి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం శ్రేణులంతా పనిచేయాలని పార్టీ కోర్ కమిటీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా తిరుపతి పరిధిలోని ప్రతి మండలానికి ఒక ప్రత్యే బృందాన్ని పంపి, ముఖ్యమైన వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఎన్నికలు ముగిసే వరకు తిరుపతిలోనే మాకం పెట్టాలని కసరత్తులు చేస్తోంది. వీటంనింటినీ చూస్తుంటే బీజేపీ అభ్యర్థే ఖారారైనట్లు తిరుపతి వాసులు చర్చించుకుంటున్నారు. నోటిఫికేషన్ వచ్చి క్షేత్రస్థాయిలో దిగేవరకు అభ్యర్థి ప్రకటన విషయాన్ని బయటపెట్టే అవకాశం లేదని విశ్వసనీయ సమాచారం. కాకపోతే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక బీజేపీ నేతలు పూటకోమాట మాట్లాడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో బీజేపీ నుంచి రావెల కిషోర్ బాబు రింగ్ దిగనున్నట్లు అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

## బలోపేతానికి బాబు ప్రణాళికలు

**విజయవాడ, జనవరి 20, (ప్రజాపాలన) :** చంద్రబాబు స్థానిక సంస్థలను బలంగా కోరుకుంటున్నారు. అందులో గెలుపోటముల సంగతి పక్కన పెడితే పార్టీ గాడిన పడటానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. గత ఇరవై నెలలుగా 175 నియోజకవర్గాల్లో పార్టీ నేతలు బయటకు రావడం లేదు. అడపా దడపా కొందరు ముఖ్యనేతలు, కేసులు నమోదయిన వారు మాత్రమే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనకు దిగుతున్నారు. చంద్రబాబు ఎన్నిసార్లు వీడియోకాన్ఫరెన్స్ లు, టెలికాన్ఫరెన్స్ లు పెట్టినా ప్రయోజనం లేకుండా పోతోంది. పార్టీ కార్యక్రమాలను కూడా అనేక నియోజకవర్గాల్లో సక్రమంగా నేతలు చేపట్టడం లేదు. కేంద్ర పార్టీ కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో పార్టీ యాక్టివిటీ ఏమీ లేదని నివేదికలు అందాయి. నియోజకవర్గ స్థాయి నేతలు సయితం పార్టీ కార్యాలయం వైపు చూడటం లేదు. అదే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే పార్టీ నేతలు ఖచ్చితంగా బయటకు వస్తారు. పార్టీ గుర్తు లేకపోయినా తమ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం ముందుకు వస్తారు. గ్రామస్థాయిలోనూ పార్టీ జెండా మళ్లీ రెప రెపలాడుతుంది. అందుకే స్థానికసంస్థలు వీలయినంత త్వరగా జరగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీకి గెలుపు అవకాశాలు తక్కువే అయినా ఓటమి పాలయినా మరో మూడేళ్ల పాటు బరిలో నేతలు ఉంటారు. అన్ని పంచాయతీల్లో తమ పార్టీ మద్దతుతో అభ్యర్థులను నామినేషన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పార్టీ నేతలను ఆదేశించారు. ఎవరైనా బెదిరింపులకు దిగితే సమిష్టిగా ఎదురుకోవాలని, ఏకగ్రీవానికి తావివ్వకూడదని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. అందుకే ఆన్ లైన్ లో నామినేషన్లు దాఖలు చేసేలా వెసులు బాటు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ను చంద్రబాబు కోరారు. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పార్టీ మరింత పుంజుకుంటుందన్నది చంద్రబాబు అంచనా.

**మతం కార్డు తీస్తున్న బాబు**

ఒపీనియన్స్ చేంజ్ చేసుకోకపోతే పొలిటీషియన్ కాదని కన్యాశుల్కం నాటకంలో ఒక పాత్రధారి అంటాడు. మరి చంద్రబాబు లాంటి రాజకీయ నాయకులు ఆధునిక భారతంలో ఉద్భవిస్తారు అని ఊహించి రాశారో ఏమో కానీ వాస్తవంలో అదే జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఏకంగా ఇపుడు తానే మారిపోయారు అని తెలుగుదేశంలో అతి పెద్ద చర్చ సాగుతోంది. ఈ దేశంలో హిందూత్వ అజెండా ఎవరిది అంటే కచ్చితంగా చెప్పే పేరు బీజేపీదే. ఆ పార్టీతో దోస్తీ చేయాలని చంద్రబాబు గత రెండేళ్లుగా చేయని ప్రయత్నం లేదు. చివరాఖరుకు బాబు తానూ, తన పార్టీని కూడా మార్చేసే రేంజిలోకి వెళ్ళిపోయారు. పసుపు రంగు టీడీపీది, కాషాయం రంగు బీజేపీది, ఈరెండూ కలిస్తే పారాణి అవుతుంది. పాలిటిక్స్ లో బంపర్ బోణీ కుదురుతుంది అని భావించారో ఏమో కానీ చంద్రబాబు ఒక్కసారిగా రంగూ రూపూ కూడా చేంజ్ చేసేశారు. హిందూత్వ కార్డు తో ఆయన బీజేపీ కంటే రెండు అడుగులు దూరం ముందున్నారు. ఏదో హిందూ కార్డుని అడ్డం పెట్టుకుని తెలుగు రాష్ట్రాలో పాగా వేయాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు చంద్రబాబు అడ్డంగా గండి కొట్టడం కమలం పెద్దలనే విస్తుపోయేలా చేస్తోంది. ఏ పార్టీ అయినా పొత్తులు పెట్టుకోవడంలో తప్పులేదు. తమకు సిద్ధాంతాలతో సంబంధం లేని పార్టీలతో కూడా రాజకీయ అవసరాల కోసం చాలా పార్టీలు కలుస్తాయి. అంత మాత్రం చేత వారి మూల సిద్ధాంతాలను అసలు మార్చుకోవు. అవే ఏ పార్టీకైనా ఆత్మ. మరి చంద్రబాబు ఎంత దూరం వెళ్లారంటే బీజేపీ పొత్తు కోసం తన పార్టీ మూల సిద్ధాంతాలకే తిలోదకాలు ఇచ్చేస్తున్నారు. తాను సైతం బీజేపీ వాదినని గట్టిగానే చెప్పేసుకుంటున్నారు. ఒకనాడు గుళ్ళూ గోపురాల పార్టీ, మసీదులను కూలగొట్టే పార్టీ అని విమర్శలు చేసిన చంద్రబాబుకు ఇపుడు అదే పార్టీ ఫిలాసఫీ దిక్కు అయినా అన్న విమర్శలు వస్తున్నా ఖాతరు చేయడంలేదు. ఏపీలో జగన్ ని కొట్టాలంటే ఇంతకంటే పదునైన ఆయుధం వేరేది లేదని చంద్రబాబు బాగా డిసైడ్ అయినట్లుగా ఉందని అంటున్నారు. కులం కార్డు కంటే మతం కార్డు ఇంకా పెద్దది. బీజేపీ బీహార్, యూపీ లాంటి రాష్ట్రాలలో అమలు చేస్తున్నది అదే. చిన్న గీత పక్కన పెద్ద గీత గీసి రాజకీయాలను అనువుగా మార్చుకోవడం అన్న మాట. ఇక ఏపీలో చూస్తే జగన్ అన్ని వర్గాలాకూ చేరువ అవుతున్నారు. దాంతో ఆయన క్రిస్టియన్ మతాన్ని ఆసరా చేసుకుని దెబ్బ కొట్టాలని చంద్రబాబు ఫిక్స్ అయిపోయారు. బీజేపీ హిందూత్వ అజెండా తీసుకున్నా ఏపీలో ఆ పార్టీకి బలం లేదు, దాంతో తానే ఆ కార్డుతో గేరు మారిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని బాబు కొత్త ఆలోచనలే చేస్తున్నారు. అయితే దీని మీద టీడీపీలో రచ్చ అవుతోంది. పార్టీలో చాలా మంది తమ్ముళ్ళు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుట. జగన్ కోసం మూల సిద్ధాంతాలను వదిలేయడమేంటి అన్న చర్చ అయితే పసుపు శిబిరంలో సాగుతోందిట.

# ముద్రగడకు రాజ్యసభ ఆఫర్



**కాకినాడ, జనవరి 20, (ప్రజాపాలన) :** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం బీజేపీలో చేరుతున్నారా. పార్టీ జాతీయ నేత ఆయనతో సంప్రదింపులు జరిపారు. పార్టీలో చేరాలని ఆహ్వానించారు. టీడీపీ..వైసీపీకి భిన్నంగా ఏపీలో సామాజిక సమీకరణాలతో ఎదగాలని చూస్తున్న బీజేపీ అందుకు తగ్గట్టుగానే పావులు కదుపుతోంది. ఇద్దరి భేటీ బయటకు వచ్చిన స్టోరీ ఒకటైతే లోపల ఇంకేదో జరిగిందా బీజేపీలో చేరాలంటే ముద్రగడ వేస్తున్న లెక్కల పై ఇప్పుడు కమలనాథులు కుస్తీ పడుతున్నారట..రాజకీయంగా ఏపీలో ఓ ప్రధాన సామాజికవర్గంపై గురిపెట్టిన బీజేపీ.. మిషన్ ఆపరేషన్‌లో భాగంగా కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంతో భేటీ అయ్యారు ఏపీ బీజేపీ సారథి సోము వీర్రాజు. ఇది వ్యక్తిగత భేటీ కాదని తేల్చేశారు వీర్రాజు. ముద్రగడను బీజేపీలోకి ఆహ్వానించినట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది. ఈ సందర్భంగా జరిగిన చర్చలు.. ప్రస్తావనకు వచ్చిన అంశాలు.. షరతులు.. ప్రశ్నలు.. సమాధానాలపై రాజకీయంగా ఆసక్తికర చర్చ మొదలైంది. కోస్తాలో బలమైన కాపు సామాజిక వర్గం అండగా వస్తే మిగిలినవర్గాల ఓట్లతో రాష్ట్రంలో ప్రధాన పక్షంగా ఎదగాలన్నది బీజేపీ స్కెచ్‌గా కనిపిస్తోంది. ఏపీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం..కాపు ఉద్యమ నేతగా గుర్తింపు ఉన్న ముద్రగడ పద్మనాభంను తమ పార్టీలో చేర్చుకొనేందుకు బీజేపీ నేతలు పావులు కదుపుతున్నారు. టీడీపీ..వైసీపీ లకు ప్రధానంగా అండగా నిలిచే రెండు వర్గాల కంటే భిన్నంగా కాపులను దగ్గర చేసుకోవలాని బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే జనసేనను చేయిపట్టుకుని నడిపిస్తోంది. ఒకవేళ జనసేన దూరం జరిగితే.. కాపు సామాజికవర్గం ఓటర్లు జారిపోకుండా ముద్రగడకు గాలం వేస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. కాపు రిజర్వేషన్ల ఉద్యమాన్ని పీక్‌కు తీసుకెళ్లిన ముద్రగడ.. తనపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలకు మనస్తాపం చెంది ఒక్కసారిగా ఉద్యమం కాడి వదిలేశారు. బీజేపీలో చేరేందుకే పోరాటం నుంచి తప్పుకొన్నారని అప్పట్లో చర్చ సాగింది. ఇప్పుడు ముద్రగడ కాదని అనుకున్నా.. కాపు రిజర్వేషన్ల పోరాటంపేరు చెబితే ఆయనే గుర్తుకొస్తారు. అందుకే ఆయనికి ఎలాగైనా కాషాయ కండువా కప్పేయాలన్నది బీజేపీ ఆలోచన. అయితే తాజా భేటీలో కాస్త నమ్మకం కుదర్చడానికి ఆర్ ఎస్ఎస్ సీనియర్ నేతతో వీడియో కాల్ మాట్లాడించారట సోము వీర్రాజు. గతంలో ఆంధ్రప్రాంతంలో పనిచేసిన ఆ సంఘ్ నేతకు గతం లోనే ముద్రగడతోపరిచయం ఉంది. ముద్రగడ కూడా ఒకప్పుడు కొంత కాలంపాటు బీజేపీలో పనిచేశారు. తాజా భేటీలో కాపు ఉద్యమ నేతకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసినట్టు సమాచారం. ముద్రగడ సీనియర్ రాజకీయ నేత. ఆయనకు తగిన రీతిలో ఆఫర్ లేకపోతే అంత తేలికగా బీజేపీ కండువా కప్పుకోరు. అలాగే కాపులకేం చేస్తారన్నది స్పష్టత కావలంటారు. పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న కాపుల రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని.. అలాగే చేస్తే అట్టహాసంగా బీజేపీలో చేరతానని ఆయన హామీ ఇచ్చారట. దీనిపై కమలనాథులు ఆలోచనలో పడినట్టు సమాచారం. సమాచారం అలాగే బీజేపీలో చేరితే కోస్తాలో తన అనుచర వర్గానికి ఎన్నికల్లో కొన్ని టికెట్లు కోరే అవకాశం ఉందట. మరి.. ముద్రగడ పెట్టిన షరతులు బీజేపీ ఎంత వరకు ఆమోదిస్తుందో చూడాలి?.

## అన్నా రాంబాబు దూకుడే శాపమా

**ఒంగోలు, జనవరి 20, (ప్రజాపాలన) :** సైలెంట్ గా ఉండే ఎమ్మెల్యే ఒక్కసారిగా స్పీడయ్యారు. తనకు నచ్చని పనిచేసిన వారిపై నోరు పారేసుకుంటున్నారు. గతంలో సైలెంట్‌గా రాజకీయం నడిపిన ఆయన ఇప్పుడు రూటు మార్చి టాప్ గేర్‌లో వెళ్తుండటంతో నియోజకవర్గ ప్రజలతో పాటు ప్రత్యర్థులు సైతం షాక్ కి గురవుతున్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యల వివాదం ప్రత్యర్థి పార్టీ కార్యకర్త మరణానికి కారణమవ్వడంతో ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే పై ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ప్రకాశం జిల్లా గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వీడియోలు గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి. రాంబాబేనా ఇలా మాట్లాడింది అని గిద్దలూరులో చర్చ జరుగుతోంది. అందుకే ఎవరైనా తనకు నచ్చని పని చేస్తే ఓ రేంజ్‌లో విరుచుకు పడుతున్నారట. ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగైనా.. ప్రత్యర్థి పార్టీ కార్యకర్త అయినా ఈక్వెల్‌గా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. పబ్లిక్‌లోనే బూతులు తిట్టేస్తున్నారు. ఇలాంటి వీడియోలు.. ఆడియోలు ఇప్పుడు గిద్దలూరులో ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. ఇవి కాస్తా వీడియోలు.. ఆడియోల రూపంలో సోషల్ మీడియాకు ఎక్కడం.. రచ్చ రచ్చ కావడం కామనైపోయింది. 2009లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి పీ ఆర్పీ ఎమ్మెల్యేగా గెలిచిన అన్నారాంబాబు అంతకు ముందు కాంట్రాక్టర్ గా పని చేశారు. . ఆ తర్వాత కాంగ్రెస్, టీడీపీ తిరిగి 2019 ఎన్నికల సమయంలో వైసీపీలో చేరారు రాంబాబు. ఆ ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ పదిహేనేళ్ల రాజకీయ జీవితంలో రాంబాబు చాలా సైలెంట్ అన్న ముద్ర పడింది. అలాంటిది కోపం వస్తే ఏదో పూనకం వచ్చినట్టుగా ఊగిపోతున్నారట. పనులు చేయలేదని ప్రభుత్వ ఉద్యోగులపై చిర్రుబుర్రులాడటం.. విపక్ష పార్టీ కార్యకర్తలపై విరుచుకుపడటానికి వెనకాడటం లేదట ఎమ్మెల్యే. అన్నా రాంబాబు కాన్సెప్ట్ ఏదైనా.. బూతులు తిట్టిన వీడియోలు మాత్రం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. రెండు నెలల క్రితం కంభం మండలం ఎర్రబాలెం ఎఖీా కాశీం వలీపై శివాలెత్తారు ఎమ్మెల్యే. ఈ ఘటనపై చర్చ జరుగుతుండగానే బేస్తవారిపేట మండలం సింగన్నపల్లిలో తన కారుకు ఎదురెళ్లిన జనసేన కార్యకర్త చంద్రశేఖర్ విషయంలోనూ అదేవిధంగా నోటికి పని చెప్పారు. వార్నింగ్‌లు ఇచ్చారు. ఈ వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఎమ్మెల్యే దూషణలకు మనస్తాపం చెందిన జనసేన కార్యకర్త ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని తెలియడంతో ఈ వివాదం రాజకీయంగా కొత్త మలుపుతిరిగింది. సైలెంట్‌గా ఉంటే లాభం లేదని అనుకున్నారో ఏమో.. రాంబాబు సడన్ గా దూకుడు పెంచారని పార్టీ కేడర్ చెవులు కొరుక్కుంటోంది. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మళ్లీ శాసనసభ్యుడు అనిపించుకునేందుకు వేచి చూడాల్సి వచ్చింది. చివరకు పార్టీలు మారి లక్‌ను పరీక్షించుకున్నారు. ఇప్పుడా అదృష్టాన్ని శాశ్వతం చేసుకోవాలనే ప్లాన్‌లో భాగంగా ఆయన గేర్ మార్చి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. కానీ ఎమ్మెల్యే నోటి దూల మత్రం ఆయనకి శాపంగా మారుతుందని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది.



## నారాయణ... నారాయణ స్వామి

**తిరుపతి, జనవరి 20, (ప్రజాపాలన) :** ఏపీ డిప్యూటీ సీఎం,ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి సొంత పార్టీ నేతలకు షాకిస్తున్నారు. రాష్ట్రంలో ఏ మంత్రికి తనకు ఉన్నన్ని బాధలు లేవని తాను ఎంత ఓపిక గా చెబుతున్నా గ్రూపు రాజకీయాలతో ఇబ్బందులు పెడుతున్నారని సొంత కేడర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక అంతేనా మీరు వద్దంటే ఇక ఆ నిర్ణయం కూడా తీసుకుంటానంటూ సొంత పార్టీ నేతలను గట్టిగానే అదిలించారు. డిప్యూటీ సీఎం అంతలా ఇబ్బందిపెడుతున్న సొంత పార్టీ నేతలు ఎవరబ్బా అని అన్ని పార్టీల నేతలు చిత్తూరు జిల్లాలో ఆసక్తిగా చర్చించుకుంటున్నారట? రాష్ట్రంలో ఎవరికీ లేనన్ని బాధలు తనకే ఉన్నాయని తెగ బాధపడుతున్నారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి. గ్రూపు రాజకీయాలు కొలిక్కి రాకపో వడం.. ప్రతి విషయంలో కేడర్ చుక్కలు చూపిస్తుండటంతో ఏకంగా రాజ కీయాల నుంచే తప్పుకొంటానని హెచ్చరించారు. నారాయణస్వామి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా ఆ సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడని ఆయన.. డిప్యూటీ సీఎం అయ్యాక అన్నీ ఇబ్బందులేనట. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న నాయకుడికి సమస్యలేంటా అని అంతా ఆశ్చర్యపోవచ్చు. కానీ.. ఆయన నోటినుంచి వచ్చిన మాటలు విన్న తర్వాత అంతా సానుభూతి వ్యక్తం చేస్తున్నారట? చిత్తూరు జిల్లా అంటే గ్రూప్ పాలిటిక్స్‌కి పెట్టింది పేరు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. నారాయణ స్వామి మంత్రి అయ్యాక.. గ్రూప్ పాలిటిక్స్ కాస్తా గంగాధర నెల్లూరులో పీక్స్ చేరాయట. నియోజకవర్గంలోని గంగాధర నెల్లూరు, పెనుమూరు, వెదురుకుప్పం, ఎస్ ఆర్ పురం, కార్వేటినగరం మండలాల్లో గ్రూపు రాజకీ యాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. అందుకు కారణాలు లేకపోలేదని చెబుతారు స్థానిక వైసీపీ నాయకులు. వైసీపీ కోసం కష్టపడ్డ వారికి కాకుండా.. ఎన్ని కల్లో ఒక్కపైసా ఖర్చు చేయనివారికి కాంట్రాక్ట్ పనులు.. ఇసుక రీచ్‌లు ఇచ్చారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయట. మండలంలో జల్లికట్టు నిర్వహ ణకు కొన్ని గ్రామాలకు అనుమతి ఇవ్వలేదు. దీనిని మనసులో పెట్టుకున్న కొంతమంది.. మాకు మీ దగ్గర విలువలేదు.. మా కోసం ఒకరోజు వస్తా రుగా అప్పుడు చూద్దాం అని నారాయణస్వామితో నేరుగానే చెప్పేశారట. ఈ సందర్భంగా వాగ్వాదానికి దిగారట. నిజానికి వెదురుకుప్పం మం డలంలో రెండు వర్గాలుగా నాయకులు మధ్య వర్గ పోరు నడుస్తుంది. నెల క్రితం మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నాగరాజురెడ్డి.. టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి భీమ శంకర్ రెడ్డిలు డిప్యూటీ సీఎంను కాదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకొన్నారు. ఈ చేరికలు వైసీపీలోని మరో వర్గానికి రుచించలేదట. గ్రామం నుంచి కొందరిని తరిమివేయాలంటే ఎలా? ఎక్కడైనా అలాంటి చట్టం ఉందా?.. మీరు వద్దంటే చెప్పండి రాజకీయాల నుంచి తప్పుకుంటా.. అని డిప్యూటీ సీఎం కేడర్ ముఖం మీదే చెప్పేశారట. జల్లికట్టుపై నేనేమీ చేయలేకపోయాను.. ఎస్పీతో మాట్లాడినప్పటికీ అనుమతి ఇవ్వలేదు..ప్లీజ్ అర్థం చేసుకుని మారండని కేడర్‌తో ఆయన వేడుకున్నారట. గ్రూపు రాజకీయాలకు తోడు.. అధికారులు మాట వినకపోవడంతో..ఒత్తిళ్లను తట్టుకోలేకపోతున్నారట డిప్యూటీ సీఎం. ఈ అంశంపై ఎప్పటి నుంచో ఆవేదన ఉన్నా..సమయం చూసుకుని బరస్ట్ అయ్యారని అనుకొంటున్నారు.

# కామ్.. అయిపోయిన కావూరి



**ఏలూరు, జనవరి 20, (ప్రజాపాలన) :** నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ చరిత్ర సొంతం చేసుకున్న నాయకుడు కావూరి సాంబశివరావు. వినయశీలి, విద్యావంతుడు, మృదు స్వభావి, ఆలోచనా తత్పరుడుగా పేరు తెచ్చుకున్న నేతగా కూడా ఆయన గుర్తింపు పొందారు. ముఖ్యంగా కాంగ్రెస్‌లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎంపీగా ఆయన మచిలీపట్నం నుంచి గెలిచి రికార్డు సృష్టించారు. 1989లో ఆంధ్రాలో కాంగ్రెస్ తుడిచి పెట్టుకుపోతే ఆయన ఎంపీగా కావూరి సాంబశివరావు గెలిచారు. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో జిల్లా మారి కూడా ఆయన ఏలూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అంతే కాదు, కాంగ్రెస్‌లో తనకంటూ.. ప్రత్యేకతను సంతరించుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం కేంద్రంలోని కాంగ్రెస్ నేతలతో తనకున్న సంబంధాలకు మరింతగా పదును పెట్టి చివర్లో ఓ రేంజ్‌లో హవా చెలాయించారు. ఈ క్రమంలోనే తన చిరకాల కోరిక అయిన కేంద్ర మంత్రి పదవిని కూడా కావూరి సాంబశివరావు సొంతం చేసుకున్నారు. అదే సమయంలో తన అనుచరులకు కూడా పదవులు ఇప్పించుకున్నారు. అలాంటి నాయకుడు రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో కాంగ్రెస్‌కు దూరమయ్యారు. నిజానికి సమైక్య రాష్ట్ర కోసం గళం విప్పిన నాయకుల్లో కావూరి సాంబశివరావు కూడా ఒకరు. అయితే.. ఏపీ నేతల మాటలకు కాంగ్రెస్ విలువ ఇవ్వకపోవడంతో కావూరి పార్టీకి దూరంగా వచ్చారు. ఈ క్రమంలోనే ఆయన బీజేపీలోకి చేరిపోయారు. 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో ఏదైనా పదవి లభించకపోతుందా ? అని కావూరి సాంబశివరావు భావించారు. ముఖ్యంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని భావించారు. అయితే.. కావూరి సాంబశివరావు సామాజిక వర్గం నేతల లాబీయింగ్ ఎక్కువగా ఉండడం, కేంద్ర బీజేపీ నేతలు ఏపీపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం వంటి కారణాల నేపథ్యంలో కావూరి ఆశలు ఫలించలేదు. దీంతో ఆయన మౌనంగా ఉంటున్నారు. అసలు ఆయన బీజేపీలో ఉన్నారా ? అన్న సందేహాలు కూడా ఉన్నాయి. వాస్తవానికి 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి కావూరి సాంబశివరావుకి ఆహ్వానం అందింది. అయితే.. అప్పటికే ఎన్నికలకు రంగం సిద్ధం కావడంతో కావూరి సాంబశివరావు సునిశితంగా తిరస్కరించారు. ఇప్పుడు కావూరి సాంబశివరావు బీజేపీలో ఉన్నా.. మౌనంగా ఉంటున్నారే తప్ప.. ఎక్కడా స్పందన ఉండడం లేదు. వయసు రీత్యా కూడా ఆయన అనారోగ్యంతో ఉన్నారనే ప్రచారం ఇటీవల వచ్చింది. తన రాజకీయ వారసురాలిగా ఒక కుమార్తెను తీసుకురావాలని ప్రయత్నించినా.. సాధ్యం కాకపోవడంతో కావూరి కుటుంబం నుంచి రాజకీయంగా ఎవరూ వెలుగు చూడలేక పోయారు. కావూరి సాంబశివరావు వారసత్వాన్ని అందిపుచ్చుకోలేక పోయారు. ఫలితంగా నాలుగు దశాబ్దాల పాటు రాష్ట్రంలోను, కేంద్రంలోను రాజకీయ చక్రంతిప్పిన కావూరి.. పాలిటిక్స్‌కు శుభం కార్డు పడినట్టేనని అంటున్నారు ఆయన అభిమానులు.

## మెగాస్టార్ మూవీకి మ్యూజిక్ అందించే ఛాన్స్ కొట్టేసిన థమన్..!



మెగాస్టార్ చిరంజీవి మలయాళ బ్లాక్ బస్టర్ మూవీ 'లూసిఫర్' తెలుగు రీమేక్ లో నటించనున్న సంగతి తెలిసిందే. 'ఆచార్య' సెట్స్ పై ఉండగానే చిరు ఈ రీమేక్ ని ప్రకటించడమే కాకుండా డైరెక్టర్ ని కూడా ఫైనల్ చేశాడు. ఎంతో మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ చివరికి మెగా రీమేక్ ని డైరెక్ట్ చేసే అవకాశం 'తనిఒరువన్' ఫేమ్ మోహన్ రాజాకు దక్కింది. కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో ఎన్వీఆర్ సినిమా బ్యానర్ పై రామ్ చరణ్ - ఎన్వీ ప్రసాద్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ వారంలోనే సెట్స్ పైకి వెళ్లనున్న ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ని ఫైనలైజ్ చేశారు. మెగాస్టార్ సినిమాకి మ్యూజిక్ అందించాలని ఎప్పటి నుంచో వేచి చూస్తున్న ఎస్.ఎస్. థమన్ కి ఈ అవకాశం దక్కినట్లు స్వయంగా ట్విట్టర్ ద్వారా తెలియజేశాడు. థమన్ ట్వీట్ చేస్తూ "ప్రతి మ్యూజిక్ కంపోజర్ కి ఇదొక బిగ్గెస్ట్ డ్రీమ్. ఇప్పుడు నా వంతు వచ్చింది. బాస్ శ్రీ మెగాస్టార్ చిరంజీవిగారి మీద నాకున్న ప్రేమను ప్రదర్శించే అవకాశం వచ్చింది. చిరంజీవిగారితో మరియు మై బ్రదర్ మోహన్ రాజాతో నా మ్యూజికల్ జర్నీ 'లూసిఫర్' (తెలుగు)తో మొదలవుతోంది" అని పేర్కొన్నాడు.

థమన్ ఇంతకముందు 'బ్రూస్ లీ' సినిమాలో చిరు ఎంట్రీ కోసం అదిరిపోయే రేంజ్ లో బ్యా గ్రౌండ్ స్కోర్ అందించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బిగ్ బాస్ నటించే సినిమాకి ఛాన్స్ దక్కడంతో థమన్ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ ని ఈ నెల చివర్లో సెట్స్ పైకి తీసుకెళ్లి ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ లలో ఏకధాటిగా షూటింగ్ జరిపేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అజయ్ దేవగన్‌కి చెయ్యిచ్చిన రాజమౌళి!




దర్శకధీరుడు రాజమౌళి బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ ప్రస్తుతం కలిసి జర్నీ చేస్తున్నారు. 'ఆర్ ఆర్ ఆర్' సినిమాలో అజయ్ ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. కాగా.. బాలీవుడ్లో 'మేడే' అనే చిత్రం చేస్తున్నాడు అజయ్. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అజయ్ తోపాటు బిగ్ బి అమితాబ్ రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తున్నారు. అయితే.. ఈ సినిమా విషయంలో అజయ్ కు చెయ్యందించాడు రాజమౌళి. రాజమౌళి టెక్నికల్ వండర్ 'ఈగ' హిందీలో రీమేక్ అవుతున్న విషయం తెలిసిందే. 'మక్కీ' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అజయ్ దేవగన్ వాయిస్ ఓవర్ అందించాడు. ఎలాగో 'ఆర్ ఆర్ ఆర్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ విధంగా అజయ్ - రాజమౌళి మధ్య బాండింగ్ పెరిగింది. ఈ సాన్నిహిత్యంతోనే అజయ్ దేవగన్ కు సహకారం అందించాడట జక్కన్న. కరోనా వైరస్ మహమ్మారి వల్ల 'మేడే' షూటింగ్ విషయంలో అజయ్ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. సెట్స్ లొకేషన్స్ విషయంలో అంచనాలన్నీ తారుమారవడంతో కష్టాలు పడ్డాడు. ఈ విషయం గుర్తించిన రాజమౌళి.. హైదరాబాద్లో షూటింగ్ కంటిన్యూ చేయాలని సలహా ఇచ్చాడట. అంతేకాకుండా.. సినిమా సెట్స్ కోసం తన ఆర్ట్ డైరెక్టర్ సాబు సిరిల్ సహాయం చేస్తారని హామీ ఇచ్చాడట రాజమౌళి. దీంతో హైదరాబాద్ లో వాలిపోయిన అజయ్.. రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్లు నిర్మించాడట. ఇందుకోసం సాబు సిరిల్ తో కలిసి ఆరు నెలలు వర్క్ చేశాడట అజయ్. ఈ సెట్లలో 'మేడే' చిత్రానికి సంబంధించిన మేజర్ షెడ్యూల్స్ ఫినిష్ కానున్నాయి. రాజమౌళి అందించిన ఈ సహకారంతో అజయ్ దేవగన్‌వర్క్ అనుకున్న దానికన్నా ఈజీగా పూర్తవుతోందట. ఈ విధంగా వీరిద్దరి సాన్నిహిత్యం మరింతగా పెరిగిందట.

## నీలి సంద్రం షేకయ్యేలా సారా ఫోటోషూట్



ఇటీవల మాల్దీవుల విహారం నుంచి.. గోవా టూర్ నుంచి వేడెక్కించే బికినీలు అంతర్జాలాన్ని షేక్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా పటౌడీ వారసురాలు సారా అలీఖాన్ వంతు. ఈ భామ ప్రతియేటా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విదేశీ బీచ్ లలో చిలౌట్ చేసేందుకు వెళుతుంటుంది. ఈసారి కూడా అన్య దేశ బీచ్ లొకేషన్ కు వెళ్లింది. ఆ స్పాట్ నుండి కొన్ని చిత్రాలను అభిమానులకు షేర్ చేసింది. లోతైన నీలి సముద్రం చెంత సారా ఓ స్పెషల్ డిజైనర్ లుక్ తో కట్టిపడేసింది. ఫోటోషూట్ కి అంతకుమించిన సుందరమైన నేపథ్యం వేరొకటి చూడలేం. ఈ ఫోటోషూట్ కి ఒక అందమైన శీర్షికను జోడించింది. శాండీ టోస్ & సన్ కిస్డ్ నోస్ - అంటూ క్యాప్షన్ ఇచ్చింది సారా. బ్రాలెట్ .. థై స్లిట్ స్కర్ట్ లుక్ ప్రస్తుతం ఫ్యాన్స్ లో వైరల్ గా మారింది. ఇటీవలే సారా నటించిన కూలీ నంబర్ 1 రీమేక్ రిలీజైంది. బాక్సాఫీస్ ఫలితంతో సంబంధం లేకుండా.. సారా నటన డ్యాన్సులకు బోయ్స్ ఫిదా అయిపోయారు. 2020లో విడుదలైన లవ్ ఆజ్ కల్‌లో ప్రేమికురాలి పాత్రలో సారా నటనకు ప్రశంసలు కురిసాయి. కార్తీక్ ఆర్యన్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ప్రస్తుతం అత్రాంగి రే కోసం సారా సన్నద్ధమవుతోంది. ఇందులో అక్షయ్ కుమార్ - ధనుష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## అలాంటి పాత్రలకు వెనుకాడను: శృతి హాసన్



విశ్వనటుడు కమల్ హాసన్ కుమార్తెగా సినీ రంగంలోకి అడుగుపెట్టిన అందాల బొమ్మ శృతి హాసన్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కథానాయికగా రాణిస్తోంది. అయితే, ఏ ఒక్క భాషలోనూ ఆమె పూర్తి స్థాయిలో నిలదొక్కుకోలేకపోతోంది. ఫలితంగా ఆమెకు అవకాశాలు కూడా మృగ్యమయ్యాయి. 2017 తర్వాత వచ్చిన 'సి-3' చిత్రం తర్వాత ఒక్కటంటే ఒక్క తమిళ చిత్రం కూడా లేకపోవడం గమనార్హం. అదేవిధంగా తెలుగులోనూ 2017 తర్వాత ఈ సంక్రాంతికి విడుదలైన 'క్రాక్'తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే, ఈ చిత్రంలో శృతి హాసన్ ఓ బిడ్డకు తల్లిగా నటించింది. దీనిపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఓ హీరోయిన్ తల్లిపాత్ర చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శలకు శృతి హాసన్ ధీటుగానే సమాధానమిచ్చింది. కథ డిమాండ్ చేస్తే ఖచ్చితంగా తల్లిపాత్రల్లో నటిస్తానని స్పష్టం చేసింది. ముఖ్యంగా, తల్లి పాత్రల్లో నటించడం వల్ల హీరోయిన్ కెరీర్‌కి ఎలాంటి ఆటంకాలు రావని తాను భావిస్తున్నట్టు తెలిపింది. తాను ధరించే పాత్ర కీలకంగా ఉండటంతో పాటు కథతో అనుసంధానమై ఉంటే మున్ముందు కూడా అమ్మ పాత్రల్లో నటిస్తానని, ఈ విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని శృతి హాసన్ స్పష్టం చేసింది.

## కులం పేరుతో పిలిస్తే ఒప్పుకోని జగ్గూభాయ్



ఫ్యామిలీ హీరోగా సుదీర్ఘ కాలం పాటు కెరీర్ లో కొనసాగిన జగపతిబాబు ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో భాగంగా వరుసగా విలన్ పాత్రలను క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలను చేస్తున్న విషయం తెల్సిందే. జగపతి బాబుకు కులం అంటే నచ్చదట. కొన్ని రోజుల క్రితం కులం గురించి ఒక ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. టాలీవుడ్ లో కులం పేరుతో కొందరు పక్షపాతం చూపించడంతో పాటు ఇంకా పలు విభాగాల్లో కులంను పట్టించుకోవడం విచారకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తాజాగా ఈయన మరోసారి తాను కులం అనే జాడ్యంకు వ్యతిరేకిని అంటూ నిరూపించుకున్నాడు. ప్రస్తుతం జగపతిబాబు కీలక పాత్రలో నటించిన FCUK (ఫాదర్ చిట్టి ఉమ కార్తీక్) అనే సినిమా విడుదలకు సిద్దం అవుతుంది. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ జగపతిబాబును గురించి ప్రస్థావించి చౌదరి అంటూ సంభోదించాడు. వెంటనే జగపతిబాబు కల్పించుకుని నన్ను చౌదరి అనవద్దు.. కులం పేరుతో పిలిస్తే ఒప్పుకోను అంటూ జగపతి బాబుగా పిలవాలంటూ సూచించాడు. దాంతో నిర్మాత దామోదర ప్రసాద్ మార్చుకుని ఆయన్ను వ్యక్తిగతంగా నేను చౌదరి అంటాను. అయితే మీ ముందు మాత్రం జగపతిబాబు అనేందుకు అలవాటు చేసుకుంటాను అన్నాడు. మీడియా ముందు స్టేజ్ పై మాట్లాడుతున్న నిర్మాతను ఆపి తనను చౌదరి అనవద్దంటూ జగపతిబాబు చెప్పాడంటే ఆయనకు కులం విషయంలో ఎలాంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు.

## బాలీవుడ్ ఫ్యాషన్ ప్రియులకే దిమ్మ తిరిగే ట్రీట్



రోమ్ వెళితే రోమన్ లా ఉండాలని అంటారు! ఇప్పుడు ఈ సూత్రాన్ని తూ.చ తప్పక ఆచరిస్తోంది అందాల సమంత. ముంబై నగరంలో అడుగుపెడితే చాలు నార్త్ ఫ్యాషన్ ప్రపంచానికి దిమ్మతిరిగే ట్రీటిస్తోంది. సౌత్ ఫ్యాషనిస్టా స్టైలిష్ లుక్ కి హిందీ యూత్ పరేషాన్ అయిపోతున్నారు. సమంతా అక్కినేని ప్రస్తుతం ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 ప్రమోషన్స్ లో భాగంగా ముంబై మీడియాకి టచ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ప్రమోషన్స్ లో సామ్ తాజా లుక్ హాట్ టాపిక్ గా మారింది. ఆలివ్ గ్రీన్ డిజైనర్ డ్రెస్.. బూడిద రంగు డిజైనర్ జీన్స్ కి కాంబినేషన్ అపారెల్స్ తో సామ్ అదరగొట్టింది. ఇక ఆ చెవికి కింగ్ సైజ్ రింగ్ చూస్తే స్టన్నవ్వాల్సిందే. సామ్ రొటీనిటీకి భిన్నంగా ఈ కొత్త లుక్ ట్రై చేసిందని అర్థమవుతోంది. బాలీవుడ్ అంటే ఆషామాషీనా? అందుకే ఇలా స్పెషల్ కేర్ తీసుకుని మరీ ట్రెండీగా చర్చల్లోకొచ్చింది. ఈ డిజైన్‌ని ధ్రువ్ కపూర్ రూపొందించారు. దుస్తుల రంగు డల్‌గా కనిపిస్తున్నా.. సామ్ ఓవరాల్ లుక్ హైలైట్. ముఖ్యంగా ఆ చెవి రింగు ప్రత్యేక ఆకర్షణగా మారింది. అలాగే సాధనా సింగ్ రూపొందించిన ఆన్-పాయింట్ మేకప్ ఓవరాల్‌గా లుక్ లో హైప్ పెంచింది. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2లో సామ్ తీవ్రవాది పాత్రలో మెరిపించనుందన్న ప్రచారం ఉంది. రాజ్ నిడిమోరు - కృష్ణ డికె దర్శకద్వయం ఈ సిరీస్ కి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో మనోజ్ బాజ్పేయి.. ప్రియమణి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫిబ్రవరి 12 న అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలను ఈజీగా కమిట్మెంట్ అడిగేస్తారు: యువనటి కామెంట్స్



టాలీవుడ్ ఇండస్ట్రీలో తెలుగు హీరోయిన్స్ కంటే పరభాషా హీరోయిన్లకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుంటారు మేకర్స్. నిజానికి తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలే అరుదుగా కనిపించడం గమనార్హం. ఇక అదృష్టం కొద్దీ ఎవరైనా హీరోయిన్ అయితే వాళ్ళను ఆదరించే ప్రేక్షకులు తక్కువ. తెలుగు అందాలను ఏళ్ల తరబడి ఆదరిస్తున్న సినీ ప్రియులు తక్కువయ్యారు. పక్కరాష్ట్రాల మోడల్స్ వచ్చి తెలుగు ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లుగా కొనసాగుతున్నారు. అలా నేను కూడా మంచి యాక్టర్ అవుతా అంటూ ఇండస్ట్రీలో అడుగుపెట్టిందట తెలుగమ్మాయి తేజస్వి మడివాడ. పరబాషా హీరోయిన్లంత కాకపోయినా తెలుగు ప్రేక్షకులు మెచ్చేంత గ్లామర్ షో చేయడానికి అమ్మడు సిద్దంగానే ఉంది. ఇక సినీనటిగా కంటే బిగ్ బాస్ రియాలిటీ షో ద్వారా ఎక్కువ పాపులారిటీ దక్కించుకుంది తేజస్వి. 'కాంట్రవర్సీ క్వీన్' అనే ట్యాగ్ లైన్ కూడా వెంటతెచ్చుకుంది. అయితే తాజాగా అమ్మడు మరోసారి తనలోని కాంట్రవర్సీ యాంగిల్ బయటపెట్టింది. ఇండస్ట్రీలో పడుకుంటేనే అవకాశాలు దొరుకుతాయంటూ బోల్డ్ గా కామెంట్స్ చేసిందట. ఈ మధ్య తేజస్వి కమిట్మెంట్ అనే సినిమా చేసింది. ఆ సినిమా రిలీజ్ ఫంక్షన్ లో అమ్మడు ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి కొన్ని విషయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పేసింది. ఇండస్ట్రీ అందరూ కూడా కమిట్మెంట్ గురించి పాకులడుతారు. ఇండస్ట్రీలోకి రావాలనుకునే అమ్మాయిలకు డైలీ జరుగుతూనే ఉన్నాయి ఇలాంటి సంఘటనలు. ఇక సెక్స్ అంటే అందరూ మోహాలు చాటేస్తారు కానీ ఇక్కడ జరుగుతుంది అదే. ఈమె నటించిన కమిట్మెంట్ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది. లక్ష్మీకాంత్ చెన్నా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా తన లైఫ్ స్టోరీ అంటూ షాకిచ్చింది తేజస్వి. నేను ఇండస్ట్రీలోకి వచ్చేటప్పుడు చాలా కష్టాలు పడ్డాను. చాలామంది నన్ను కమిట్మెంట్స్ అడిగారు. తెలుగు అమ్మాయిలు అని ఇండస్ట్రీలో చీప్ గా చూస్తారు. అసలు తెలుగమ్మాయి అంటేనే తీసిపడేస్తారు. కానీ కమిట్మెంట్ అడగటం మాత్రం చాలా ఈజీగా అడిగేస్తారు. అదే ముంబై హీరోయిన్స్ అయితే అడగటం కొంచం కష్టం. ఎందుకంటే వాళ్ళకి మేనేజర్లు వాళ్లు వీళ్ళు ఉంటారు కదా.. నేను చాలాసార్లు కొంతమంది దగ్గర అసౌకర్యంగా ఫీలయ్యాను. ఇక ఈ సినిమా విషయానికి వస్తే ఇందులో ఓ స్టోరీ నిజంగా నా లైఫ్ కి చాలా దగ్గర సంబంధం ఉంది. అదే క్యారెక్టర్ నేను చేసాను" అంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది తేజస్వి. ప్రస్తుతం అమ్మడి మాటలు కాంట్రవర్సీకి దారితీస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..!!

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com